ASBL
LANDMARK

మహా సిటీ
The Global Digital Telugu News Paper for NRI's
# నమస్తే NRI .నెట్
అక్టోబరు, 2024 సంపుటి 14 , సంచిక 5
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL
LANDMARK




ASBL LANDMARK
THE GREAT UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved LIFESTYLE
Designed to give you more ameneties per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)




మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

అక్టోబరు, 2024 సంపుటి 14 , సంచిక 5

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc






న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి క్వాడ్ లీడర్స్ సమ్మిట్ లో ప్రధాని మోది 4వ పేజీలో...




ఘనంగా జిడబ్ల్యుటీసిఎస్ స్వర్ణోత్సవ వేడుకలు...ప్రముఖులకు సన్మానం 9 వ పేజీలో...




ఐఫా 2024 అవార్డుల వేడుక 18వ పేజీలో...



అమెరికా అధ్యక్ష ఎన్నికలు...గెలిచేదెవరో? 17వ పేజీలో...




లండన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు 11 వ పేజీలో...





పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి...
వారసునిగా నోయల్ టాటా 6వ పేజీలో...

# న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమితి క్వాడ్ లీడర్స్ సమ్మిట్ లో ప్రధాని మోదీ



భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన విజయవంతమైంది. మూడు రోజుల పర్యటన సందర్భంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో క్వాడ్ లీడర్స్ సమ్మిట్, సమ్మిట్ ఆన్ ది ఫ్యూచర్ లో మోదీ పాల్గొన్నారు. దీంతో పాటు ఆయన తన పర్యటనలో కొన్ని ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలకు కూడా హాజరయ్యారు. మోదీ అమెరికాలో తన మునుపటి కమ్యూనిటీ ఈవెంట్‌లను ఈ పర్యటనలో గుర్తు చేసుకున్నారు. 2014 మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో, 2016 కాలిఫోర్ని యాలోని శాన్ హౌ స్ లో, 2018లో హ్యూస్టన్, టెక్సాస్‌లో, 2023 వాషింగ్టన్‌లో, ఇప్పుడు లాంగ్ ఐలాండ్‌లో అంటూ మోదీ చెప్పుకొచ్చా రు. న్యూయార్క్ లోని నాసౌ వెటరన్స్ కొలోజియం స్టేడియంలో ఏర్పాటు చేసిన మోదీ సన్మాన కార్యక్రమానికి ఆయన వచ్చినప్పుడు ఆట పాటలతో ఆయనకు ఎన్నారైలు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఎన్నారైలు పాల్గొని మోదీకి జేజేలు పలికారు. న్యూయార్క్ పరిసర న్యూజెర్సీ నుంచేగాక మొత్తం 42 రాష్ట్రాలనుంచి 13,000 మందికి పైగా ఎన్నారైలు ఈ సభకు హాజరయ్యారు. సమావేశం ఆద్యం తం 'మోదీ, మోదీ' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆయన వేదికపైకి చేరుకున్న తర్వాత కూడా నిమిషాల పాటు కరతాళ ధ్వనులు ఆగకుండా కొనసాగాయి. 'భారత్ మాతా కీ జై!' నినాదంతో ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 'నమస్తే' కూడా లోకల్ నుంచి గ్లోబల్‌గా మారిందని, విదేశాల్లో స్థిరపడిన భారతీయులకే ఈ ఘనత దక్కుతుందని మోదీ అన్నారు. 'ఈ సెంటిమెంట్ మనల్ని ఐక్యంగా ఉంచుతుంది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఇదే మన అతిపెద్ద బలం. ఈ సెంటిమెంట్ శాంతియుతంగా, చట్టాన్ని గౌరవించే ప్రపంచ పౌరులుగా ఉండటానికి మనకు సహాయపడుతుంది. భారతదేశం ప్రపంచ 'విశ్వ బంధు' అని ప్రపంచాన్ని గ్రహించేలా చేస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నారైల అభిమానం తనను కదిలించివేసిందన్నారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా మన భారతీయులు నాపై ఇలా చెప్పలేనంతటి ఆదరాభిమానాలు, ఆప్యాయత కురిపిస్తూనే ఉన్నారు. దీనికి శాశ్వతంగా రుణపడిపోయాను" అని చెప్పారు. భారత, అమెరికా సంబంధాలను బలోపేతం చేయడంలో ఇండియన్ అమెరికన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మోదీ ప్రసంగం గంటా పది నిమిషాల పాటు సాగింది. ప్రసంగం పొడవునా సభికులు పదేపదే చప్పట్లు కొడుతూ, నినాదాలు చేస్తూ సందడి చేశారు.



ఇండో–అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ ఆధ్వర్యంలో 'మోదీ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "వికసిత భారత్ అంటే 'పుష్ప'. ప్రోగ్రెసివ్, అన్‌స్టాపబుల్, స్పిరిచ్యువల్, హ్యూమానిటీ, ప్రాస్పరస్" అంటూ మోదీ కొత్త నిర్వచనమిచ్చారు. దీనికి సభికుల నుంచి బ్రహ్మాండమైన స్పందన వచ్చింది. అలాగే, "ఏఐ అంటే కూడా ఆస్పిరేషనల్ ఇండియా. ఏఐ అంటే అమెరికన్ ఇండియన్స్" అని కొత్త నిర్వచనాలిచ్చి ఎన్నారైలను మోదీ ఆకట్టుకున్నారు. శాస్త్ర సాంకేతిక పరిశోధనల్లో ఇతర దేశాలను భారత్ ముందుండి నడిపిస్తోంది" అని మోదీ అన్నారు. ఈ అద్భుత ప్రగతిలో విదేశాల్లోని భారతీయులది అత్యంత కీలక పాత్ర అంటూ కొనియాడారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల్లోనూ ఇతరులను అనుసరించిన పాత రోజులను దాటుకుని గత పదేళ్లలో భారత్ ఎంతో ప్రగతి సాధించింది. ఇతర దేశాలకు మార్గదర్శకత్వం వహించే స్థాయికి చేరుకుంది. ప్రపంచ సారథిగా ఎదుగుతోంది. అవకాశాల ఇంకెంత మాత్రమూ కోసం ఎదురు చూడటం లేదు. అవకాశాలను సృష్టించుకుంటూ సాగుతోంది. అంతులేని అవకాశాలకు నెలవుగా భారత్ మారిందన్నారు. ఈ నాసౌ వెటరన్స్ కొలోజియం స్టేడియంలో జరిగిన ఈ సమావేశానికి ఎన్నారైలు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గి వరుసగా మూడోసారి పాలనా పగ్గాలు చేపట్టడాన్ని మోదీ ప్రస్తావించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోందన్నారు. భారత ప్రగతి కోసం ఈసారి అత్యంత భారీ లక్ష్యాలు నిర్దేశించుకున్నట్టు చెప్పారు. అతి సాధారణ కుటుంబంలో పుట్టిన తాను ఈ స్థాయికి ఎదుగుతానని ఎప్పుడూ అనుకోలేదన్నారు. "విధి నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. అనుకోకుండా గుజరాత్‌కు సీఎం అయ్యాను. ఆ రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు సేవలందించిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించాను. తర్వాత దేశ ప్రజలు నన్ను ప్రధానిని చేసి మరింత పెద్ద బాధ్యత కట్టబెట్టారు" అని చెప్పుకొచ్చారు. "దేశ ప్రగతికి, సుపరిపాలనకు నా జీవితాన్ని అంకితం చేశాను. అధ్యక్షుడు జో బైడెన్ నన్ను దగ్గరుండి ఆహ్వానించి మరీ తన ఇంట్లోకి తీసుకెళ్లారు. ఆయన చూపిన గౌరవం నన్నెంతగానో కదిలించింది. అది 140 కోట్ల పై చిలుకు భారతీయులకు దక్కిన గౌరవం. అమెరికాలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయులకు, వారి నిరంతర కృషికి దక్కిన గౌరవం" అన్నారు. దశాబ్దాల క్రితం తొలిసారి తాను అమెరికాకు వచ్చిన రోజులను మోదీ గుర్తు చేసుకున్నారు.

అంతర్జాతీయంగా ఆధిపత్యం సాగించడం భారత అభిమతం కాదని మోదీ అన్నారు. అయితే ప్రపంచ ప్రగతిలో, శాంతి సాధనలో కీలక పాత్ర పోషించేందుకు మాత్రం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. 'అందరికీ సమ దూరం' అన్నది పాత విధానం. 'అందరితోనూ సమాన సాన్నిహిత్యం' అన్నదే నవభారత నినాదం' అని వివరించారు. ఇది యుద్ధాలకు సమయం కాదని పునరుద్ఘాటించారు. "భారత్ అంటే ఫైర్ కాదు. ప్రపంచానికి వెలుగునిచ్చే సూరీడు" అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుత ప్రగతి సాధిస్తూ దూసుకెళ్తోందని మోదీ అన్నారు. ఫలితంగా కేవలం రెండేళ్ల వ్యవధిలోనే భారత 5జీ మార్కెట్ అమెరికాను కూడా మించిపోయిందని వివరించారు. మేడిన్ ఇండియా 6జీ టెక్నాలజీపై కూడా భారత్‌లో పెద్ద ఎత్తున పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. "ఇప్పుడు ప్రపంచ ప్రఖ్యాత మొబైల్ బ్రాండ్లన్నీ దాదాపుగా భారత్‌లోనే తయారవుతున్నాయి. భారత సెమీ కండక్టర్ చిప్‌లను అమెరికా దిగుమతి చేసుకునే రోజులు ఎంతో దూరంలో లేవు. ప్రపంచమంతా మేడిన్ ఇండియా చిప్‌ల మీదే ఆధారపడి నడవనుంది. ఇది మోదీ గ్యారెంటీ" అన్నారు.



# హర్యానాలో బిజెపి విజయం...

హర్యానాలో బీజేపీ వరసబెట్టి మూడవసారి గెలిచింది. ఇది అపూర్వ విజయం. ఎందుకంటే ఇంటా బయటా తీవ్రమైన వ్యతిరేక ప్రచారం బీజేపీకి వచ్చింది. ఇక బలమైన జాటు కులస్తులు బీజేపీని వ్యతిరేకించారు. అంతే కాదు పదేళ్ల పాటు పాలన చేయడంతో వచ్చిన యాంటీ ఇంకెంబెన్సీని తట్టుకోవడం కష్టమే. అయితే బీజేపీ హై కమాండ్ ఇవన్నీ గుర్తించి ఈ ఏడాది మార్చిలో అప్పటికి తొమ్మిదిన్నరేళ్ళుగా సీఎంగా ఉన్న మనోహర్ ఖట్టర్‌ని తప్పించి ఆయన ప్లేస్ లో నాయబ్ సింగ్ సైనీని తెచ్చింది. ఆయన చాకచక్యం రాజకీయంగా ఆయన వ్యూహాలు అభ్యర్ధుల ఎంపిక, పార్టీని ఏకత్రాటి మీద నడిపించడం అన్నది కమలానికి ఘన విజయం అందించాయని అంటున్నారు. దేశంలో రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తరువాత కేంద్రంలో బీజేపీకి రాజకీయ ప్రకంపనలు పుడతాయని రెండు చోట్లా ఓటమి తప్పదని అంతా జోస్యం చెప్పిన నేపథ్యంలో నయాబ్ సింగ్ సైనీ హర్యానాలో కమల వికాసం జరిపించడంతో పాటు కేంద్రంలోని బీజేపీకి కూడా కొత్త ఊపిరులు పోశారని అంటున్నారు.

ఈ విజయాన్ని బీజేపీ పెద్దలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని ఆ విధంగా బీజేపీలో నవతరం నేతగా నయాబ్ సింగ్ సైనీకి రానున్న రోజులలో ఉజ్వల భవిష్యత్తు ఉందని కూడా అంటున్నారు. ఆయనది బీజేపీతో మూడు దశాబ్దాల అనుబంధం. అంచలంచెలుగా ఎదుగుతూ ఈ స్థాయికి వచ్చారు. ఆయన తొలిసారి 2014లో హర్యానా లోని నారైన్‌గఢ్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక 2015లో హర్యానా ప్రభుత్వంలో కార్మిక ఉపాధి, ఇంధన శాఖల మంత్రిగా పని చేశారు. ఆయన పనితీరుని గుర్తించిన బీజేపీ నయాబ్ సింగ్ సైనీ 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కురుక్షేత్ర నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్ధిగా పోటీ చేయించింది. దాంతో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి నిర్మల్ సింగ్‌పై 3.83 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన మీద బీజేపీ గురి పెట్టి 2023 అక్టోబర్ 28న హర్యానా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమించింది. ఇక 2024 మార్చి 12న ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా అనంతరం బిజెపి శాసనసభ పార్టీ నాయకుడిగా ఆయనకు బాధ్యతలు అప్పగించింది. అలా ఆయన ఏడు నెలల క్రితం హర్యానాకు ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టారు. పార్టీని ఆయన నడిపిన తీరు, ప్రభుత్వాన్ని జనాలకు చేరువ చేసిన విధానం, ఎన్నికలను ఎదుర్కొన్న వ్యవహారం అన్నీ కలసి ఆయననే మరోసారి ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోబెట్టబోతున్నాయి. 54 ఏళ్ల వయసు ఉన్న నయాబ్ సింగ్ సైనీ బీజేపీకి ఇపుడు అతి పెద్ద ఆశా కిరణంగా మారారు ఆయన ఆరెస్సెస్ చాయిస్ కూడా కావడంతో ఆయననే మళ్ళీ సీఎం గా చేయాలని చూస్తున్నారు. దాంతో



ఆయన మళ్ళీ సీఎం గా ప్రమాణం చేయడం అన్నది లాంచనమే తప్ప మరేమీ కాదని అంటున్నారు. ఎగ్జిట్ పోల్ సర్వేలు సైతం తలకిందులైన ఈ బీజేపీ విజయం వెనుక జాట్‌యేతర వర్గం ఓటర్లు ఉన్నారని అర్ధమవుతోంది. “జాట్‌లు కాంగ్రెస్‌కు ఓటేశారు. అయితే బలమైన జాట్‌లను ఎదుర్కొనేందుకు జాట్‌యేతర వర్గాలైన ఓబీసీలు, దళితులు, అగ్రవర్ణాల ఓటర్లను తమ వైపునకు తిప్పుకోవడంలో బీజేపీ నేతలు సఫలీకృతులయ్యారు. జాట్‌లు పూర్తిగా ఒక్క కాంగ్రెస్‌కే ఓటేయకపోవడమూ బీజేపీకి లాభించింది” అని సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌లో అధ్యయనకారుడు రాహుల్ వర్మ విశ్లేషించారు. దక్షిణ హరియాణాలోని అహిర్వాల్ ప్రాంత ప్రజలు బీజేపీకి అనుకూలంగా ఉంటారు. 2014, 2019లో బీజేపీ విజయానికి ఈ ప్రాంత ఓటర్ల మద్దతే ప్రధాన కారణం. ఈసారి కూడా అహిర్వాల్ ఓటర్లు బీజేపీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో ఈసారీ అహిర్వాల్ ప్రాంతంలోని మెజారిటీ సీట్లను బీజేపీ కైవసం చేసుకుంది. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లోనూ 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో 10 చోట్ల బీజేపీ ఘన విజయం సాధించడం గమనార్హం.

# కాశ్మీర్‌లో కూటమికే అధికారం...

జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయ్యి, కేంద్ర పాలిత ప్రాంతంగా మారిన తర్వాత జరిగిన తొలి శాసనసభ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు పార్టీలతో కూడిన ‘ఇండియా’ కూటమికే పట్టంగట్టారు. శాసనసభలో మొత్తం 90 స్థానాలకు గాను ఆ కూటమి 49 స్థానాలు సొంతం చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ సాధించింది. ఇండియా కూటమిలోని నేషనల్ కాన్ఫరెన్స్ 42 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ ఆరు, సీపీఎం ఒక స్థానం దక్కించుకున్నాయి. మూడు పార్టీ లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. జమ్మూకశ్మీర్‌లో ప్రధాన ప్రాంతీయ పార్టీ అయిన నేషనల్ కాన్ఫరెన్స్ బలం పెరిగింది. ఆ పార్టీ ఓట్లశాతం 2014లో 20.77 ఉండగా, ఇప్పుడు 23.43 శాతానికి చేరుకుంది. మరో ప్రాంతీయ పార్టీ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ(పీడీపీ) ఈ ఎన్నికల్లో కేవలం 3 సీట్లకే పరిమితమైంది. ఆ పార్టీ ఓట్ల శాతం 22.67 నుంచి 8.87కు పడిపోయింది. ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన బీజేపీ మెరుగైన ఫలితాలే సాధించింది. సొంతంగా 29 సీట్లలో జెండా ఎగురవేసింది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీకి 25 స్థానాలు దక్కగా, ఈసారి మరో నాలుగు స్థానాలు పెరగడం గమనార్హం. అంతేకాకుండా ఓట్ల శాతం 23 శాతం నుంచి 25.64 శాతానికి పెరిగింది. కానీ, జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు రవీంద్ర రైనా ఓటమి పాలయ్యారు. తమ కూటమికి అధికారం దక్కినప్పటికీ కాంగ్రెస్‌కు మాత్రం ఈ ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయి. పదేళ్ల క్రితం ఆ పార్టీ 12 సీట్లు గెలుచుకోగా, ప్రస్తుతం కేవలం ఆరు సీట్లు దక్కాయి. కశ్మీర్ లోయలో ఐదు స్థానాలు, జమ్మూ ప్రాంతంలో కేవలం ఒక



స్థానం లభించింది. ఓట్ల శాతం కూడా 18 నుంచి 12 శాతానికి తగ్గిపోయింది. ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అనూహ్య విజయం సాధించింది. ఒక స్థానంలో పాగా వేసింది. జమ్మూకశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్(జేపీసీ)కు ఒక స్థానం లభించింది. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. మొత్తం 90 మంది నూతన ఎమ్మెల్యేల్లో మహిళలు ముగ్గురే ఉన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి సకీనా మసూద్, షమీమా ఫిర్దోస్, బీజేపీ నుంచి షగున్ పరిహార్ గెలిచారు. జమ్మూకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరిస్తారని పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. ఒకప్పుడు ఉమ్మడి కశ్మీర్‌కు సీఎంగా పనిచేసిన ఒమర్ ఇప్పుడు లద్దాఖ్‌ను విడగొట్టిన తర్వాత ఏర్పడ్డ విభజిత కశ్మీర్‌కు తొలి సీఎం. కానీ, ప్రభుత్వాన్ని నడపడం సులభం కాదు. సవాళ్ళు తప్పవు. ఆ మాట అంగీకరిస్తూనే, కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు పెట్టుకుంటామనీ, అదే సమయంలో రద్దయిన ప్రత్యేక ప్రతిపత్తి ఆర్టికల్ 370 పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూనే ఉంటామనీ ఒమర్ స్పష్టం చేశారు. జనం వర్గాలుగా చీలి, ఓటేసిన నేపథ్యంలో జమ్మూను వేరుగా చూడకుండా కలుపుకొని పోతూ, అక్కడి ప్రజాప్రతినిధులకు క్యాబినెట్‌లో పెద్దపీట వేయడం! ఆ సంగతి ఒమర్‌కూ తెలుసు. జమ్మూతో పోలిస్తే కశ్మీర్ లోయలోనే ఎక్కువ స్థానాలొచ్చినా రెండు ప్రాంతాలూ తమకు సమానమే ననీ, అందరి ప్రభుత్వంగా ప్రాంతాల మధ్య అంతరాన్ని తొలగిస్తామనీ ఆయన ప్రకటించారు.

మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న జమ్ముకశ్మీర్ ఎన్నికల ఫలితం ఇప్పుడు ఆసక్తికరంగామారింది. ఎందుకంటే.. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాదని.. హంగ్ ఖాయమని స్పష్టం చేశారు. అయితే.. అనూహ్యంగా స్పష్టమైన తీర్పును ఓటర్లు ఇచ్చేశారు. 90 స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ 42 స్థానాల్ని సొంతం చేసుకొని పరభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేసుకుంటూ ఉంటే.. బీజేపీ 29 స్థానాల వద్దే ఆగిపోయింది. ఎన్ సీకి మిత్రుడైన కాంగ్రెస్ కేవలం ఆరు స్థానాలకే పరిమితమైంది. ఒకప్పుడు బీజేపీకి జట్టు కట్టి ఆ తర్వాత కటీఫ్ చెప్పిన పీడీపీ కాంగ్రెస్ కంటే దారుణంగా మూడు స్థానాలకే పరిమితమైంది. జేపీసీ.. సీపీఎం.. ఆప్ పార్టీలు ఒక్కో స్థానంలో.. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏడు స్థానాల్లో విజయం సాధించారు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 October: 2024 Issue:5

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి...వారసునిగా నోయల్ టాటా



వ్యాపార దిగ్గజం, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా(86) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో ఐసీయూలో చికిత్స పొందుతున్న ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ తుదిశ్వాస విడిచారు. 20 ఏండ్ల పాటు టాటా సంస్థలను రతన్ టాటా విజయవంతంగా నడిపించారు. వ్యాపారానికి మించి దాతృత్వానికి మారుపేరుగా ఆయన నిలిచారు. అనేక పరిశ్రమలు కలిగిన టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా రతన్ టాటా 1991లో బాధ్యతలు స్వీకరించి 2012వరకు కొనసాగారు. టాటా సన్స్ చైర్మన్ బాధ్యతల నుంచి ఆయన తప్పుకున్నప్పటికీ సేవా సంస్థ అయిన టాటా ట్రస్ట్స్‌కు చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2000లో రతన్ టాటాకు పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్ పురస్కారాలు దక్కాయి. సమకాలీన భారతీయ పారిశ్రామిక ప్రపంచంలో దిగ్గజంగా అగ్రపూజలు అందుకున్న చరిత్ర ఆయనది. అపూర్వమైన రీతిలో ప్రజాభిమానం చూరగొన్న విభిన్నమైన వ్యక్తిత్వం ఆయన సొంతం. కాసులు వెదజల్లి లాభాలు దండుకోవడమనే అనైతికతకు ఆయన బహుదూరం. నిఖార్సైన నిజాయితీకి నిలువెత్తు రూపంగా జనం ఆయనను పదే పదే గుర్తుచేసుకోవడం, కథలు కథలుగా ఆయనకు సంబంధించిన ఉదంతాలను చెప్పుకోవడం చిన్న విషయం కాదు. వర్గ పక్షపాతాలకు అతీతంగా, లివింగ్ లెజెండ్‌గా సకలజనుల మన్ననలు పొందడం ఆయనకే చెల్లింది. ఎక్స్ వేదికపై 1.3 కోట్ల మంది, ఇన్‌స్టాగ్రాంలో కోటి మంది ఫాలోవర్లతో సామాజిక మాధ్యమాల్లో అత్యధిక అభిమానం పొందిన పారిశ్రామికవేత్తగా రతన్‌కు లభించిన గుర్తింపే ఇందుకు తార్కాణం.

అయితే ఓ పెద్ద పారిశ్రామిక సామ్రాజ్యానికి సారథిగా ఎదిగివచ్చిన రతన్ వ్యక్తిగత జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. తల్లిదండ్రుల విడాకులతో అనాథగా మారిన ఆయన భావి జీవితంలో ఎందరికో అన్నం పెట్టే స్థాయికి ఎదగడం విశేషం. తన జీవితపు వివిధానేక దశల్లో ప్రేమలు పూచే సీమల లోపల విహరించినా పెండ్లి ఎండమావిగానే మిగిలిపోవడం విషాదం. జంటగా మారే అవకాశం నాలుగుసార్లు తలుపు తట్టి వెనుకకు వెళ్లిపోయిందని ఆయనే చెప్పుకొన్నారు. మహాత్ములకు లోకమే కుటుంబం అన్న సూక్తిని అక్షరాలా నిజం చేసిన అమృతమూర్తిగా అద్వితీయ కీర్తిని పొందారు. పారిశ్రామికవేత్తగా, వ్యక్తిగా ఆయన వేసిన ముద్ర అనితర సాధ్యం. అందుకే ఇవాళ భారతదేశం సజల నయనాలతో ఆయనకు నివాళి ఘటిస్తున్నది.రతన్ టాటా మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు.

రతన్ టాటా దూరదృష్టి కలిగిన వ్యాపార నాయకుడని, దయాగుణం కలిగిన అసాధారణ మనిషి అని ప్రధాని 'ఎక్స్'లో కొనియాడారు. రతన్ టాటా వ్యాపారంతో పాటు దాతృత్వంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారతీయ ఆర్థిక, వ్యాపార, పరిశ్రమల్లో రతన్ టాటా అనేక సేవలు అందించారని, భారతీయ పరిశ్రమల్లో ఆయన టైటాన్ అని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రతన్ టాటా మృతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. రతన్ టాటా మృతిని జీర్ణించుకోలేకపోతున్నట్టు ఆనంద్ మహింద్ర పేర్కొన్నారు.

## నోయల్ టాటా నియామకం

టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరిగింది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్స్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హెూల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది.









RADHEY
GROUP
BUILT ON TRUST
Make Your
Big Move
WITH THE PIONEERS OF BACKYARD VILLAS &
KID-VENTURE HOMES IN HYDERABAD.
NRI FRIENDLY
INVESTMENT
OPTIONS
EXCITING COMMUNITIES
IN THRIVING LOCATION
VELIMELA,KOLLUR
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610Sft
9100 76 76 76
Rera No: P01100006237
www.radheyconstructions.com/skye
RADHEY
skye
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500Sft
9100 52 52 52
Rera No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com



# చంద్రబాబు ఢిల్లీ పర్యటన సక్సెస్... రాష్ట్రానికి పలు ప్రయోజనాలు


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల రెండు రోజుల హస్తిన పర్యటనకు వెళ్లి ప్రధాని మోదీతో, ఇతర కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. అమరావతి, పోలవరం నిధులు, రాష్ట్రంలో వివిధ రహదారుల అభివృద్ధి, రైల్వేజోన్ శంకుస్థాపన, సెయిల్‌లో విశాఖ స్టీల్ విలీనం, ఇటీవల సంభవించిన వరద బాధితులను ఆదుకొనేందుకు కేంద్రం నుంచి సాయం తదితర అంశాలపై ప్రధానితో చర్చించారు. విభజన హామీలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. దాదాపు గంటపాటు ప్రధాని, చంద్రబాబు మధ్య చర్చలు జరిగాయి. అనంతరం సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా సమావేశ వివరాలను ట్వీట్ చేస్తూ.. 'సానుకూల వాతావరణంలో ప్రధాని నరేంద్రమోదీతో సమావేశం జరగడం ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రగతిలో కీలక భూమిక పోషించే పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను కేంద్ర కేబినెట్ ఆమోదించడంపట్ల మోదీకి కృతజ్ఞతలు. ఏపీ అభివృద్ధి కార్యక్రమాల అంచనాలనూ ప్రధాని దృష్టికి తీసుకెళ్లాను. కేంద్రం పరిధిలో చేయదగినంత సాయం చేస్తామని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని మోదీ హామీ ఇవ్వడం శుభపరిణామం. ఆర్థిక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న ఏపీకి కేంద్రంనుంచి భరోసా లభించడం, రాజధాని అమరావతికి కేంద్రం మద్దతు తెలపడం ఆనందదాయకం' అని పేర్కొన్నారు.

ప్రధానితో భేటీ అనంతరం అధికారిక నివాసానికి చేరుకున్న చంద్రబాబును కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అక్కడికే వచ్చి కలిశారు. ఏపీలో రైల్వే ప్రాజెక్టులు, విశాఖ రైల్వేజోన్ అంశాలపై ముఖ్యమంత్రి, రైల్వేమంత్రి మధ్య సుదీర్ఘ చర్చలు సాగాయి. సమావేశం అనంతరం రైల్వే మంత్రితో సాగిన చర్చల సారాంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా మరో ట్వీట్ చేశారు. ట్వీట్‌లో 'దీర్ఘకాలంగా పెండిరగ్‌లోవున్న విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు హామీని ముందుకు తీసుకెళ్లినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్టవ్‌కు ధన్యవాదాలు. డిసెంబరు నాటికి కొత్త జోన్‌కు శంకుస్థాపన చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్ అంతటా వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో రైల్వే రూ.73,743 కోట్ల పెట్టుబడి పెడుతుందని చెప్పడం ఆనందంగా ఉంది. ఈ ప్రాజెక్టలలో ఏపీలోని హౌరా– చెన్నై నాలుగులేన్ల స్ట్రెచ్, 73 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, మరిన్ని లోకల్ రైళ్లను పరిచయం చేయడం వంటివి ఉన్నాయి. ఏపీలో లాజిస్టికల్ & కమ్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి



# ఇంటిగ్రేటేడ్ స్కూళ్ల ఏర్పాటుతో విద్యాభివృద్ధి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, వారి విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగానే వివిధ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కొందుర్గులో ఇంటిగ్రేటేడ్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. వైద్య సదుపాయాలు కూడా మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామని తెలిపారు. తెలంగాణ విద్యాశాఖను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడిందన్న సీఎం.. ఈ ప్రభుత్వం 34 వేల మంది టీచర్లను బదిలీ చేసి, 21 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 11 వేల మంది టీచర్లకు నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. బదిలీలు, ప్రమోషన్ల విషయంలో చిన్న వివాదం కూడా లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో 10 వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని మండిపడ్డారు సీఎం. 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిన కేసీఆర్.. ప్రభుత్వ పాఠశాలల్ని బాగుచేయలేదని విమర్శలు గుప్పించారు. పేదలకు విద్యను దూరం చేయాలన్న కుట్రతో బీఆర్ఎస్ సర్కార్ పనిచేసిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సర్కార్ 5 వేల పాఠశాలలను మూసివేసిందని ధ్వజమెత్తారు. 'కేసీఆర్ కొడుకు, కూతురు, అల్లుడికి పదవులు ఇచ్చారు. 10 జిల్లాల తెలంగాణను 33 జిల్లాలు చేశారు. 1020 రెసిడెన్సియల్ స్కూల్స్‌లో కనీస వసతులు లేవు. టీచర్లతో పెట్టుకుంటే ఏమీ చేయరు కానీ.. పోలింగ్ రోజు బూత్‌లలో చేయాల్సింది చేస్తారు. బర్రెలు, గొర్రెలు ఇవ్వాలని కేసీఆర్ చూశారు కానీ ఉద్యోగాలు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా వచ్చినా.. వాళ్ల బుద్ధి మారలేదని విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండుసార్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక అలా జరగదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, అభివృద్ధిని తీసుకువస్తుందని అన్నారు. సాధించిన తెలంగాణలో ఉద్యోగాలు వస్తాయని గతంలో ఆశించారు. కానీ, గత సీఎం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం ఏనాడు చేయలేదు. మా ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖలో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. వివాదం లేకుండా 21వేల మంది టీచర్లకు ప్రమోషన్లు కల్పించాం. నిరుద్యోగుల సమస్యలను బీఆర్ఎస్ పట్టించుకోలేదు. ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత ఉద్యోగాలు ఊడగొట్టాలని ఆనాడే చెప్పా. తండ్రీ కొడుకుల కొలువులు ఊడగొడ్తే.. మీకు కొలువులు వస్తున్నాయి. ఏదో రకంగా నోటిఫికేషన్లు అడ్డుకోవాలని కుట్రలు చేశారు. ఉద్యోగాలు ఇస్తుంటే కొందరు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు. తెలంగాణ సమాజం మీద మీకెందుకంత కోపం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామని బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. నేను ప్రభుత్వం పాఠశాలలోనే చదువుకున్నా. ఇకపై బీఆర్ఎస్ అధికారంలోకి రాదు. ప్రభుత్వ స్కూళ్లకు పంపడానికి కొందరు నామోషీగా ఫీలవుతున్నారు. పేదోళ్లు తాళిబొట్టు తాకట్టుపెట్టి ప్రైవేటు స్కూళ్లకు పంపిస్తున్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు

# ఘనంగా జిడబ్ల్యుటీసిఎస్ స్వర్ణోత్సవ వేడుకలు...ప్రముఖులకు సన్మానం



బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (జిడబ్ల్యుటీసిఎస్) గోల్డెన్ జూబ్లి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడును జీవితసాఫల్య పురస్కారంలో సత్కరించారు. లీస్ బర్గ్‌లోని ద్రోమవల్ల ఫామ్ 14980లో ఈ వేడుకలకు వేలాదిమంది తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖులతోపాటు తానా, ఇతర తెలుగు సంఘాల నాయకులు, వాషింగ్టన్ డీసీలో ఉన్న ప్రముఖులతో ఈ వేడుకలు సందడిగా కనిపించాయి. జిడబ్ల్యుటీసిఎస్ అధ్యక్షుడు కృష్ణ లాం ఆధ్వర్యంలో



ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. 'విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం గర్వించదగ్గ విషయం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఏకం చేయడానికి ఇలాంటివి ఎంతగానో తోడ్పడుతున్నాయి' అని తెలిపారు. రెండురోజులపాటు జరిగిన ఈ వేడుకల్లో తొలిరోజున బాంక్వెట్ కార్యక్రమాన్ని జరిపారు. మొదట గణేశ నృత్యంతో కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ కార్యక్రమాల తరువాత పలువురు ప్రముఖులు ప్రసంగించారు.



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ప్రముఖ సాహితీవేత్త జొన్నవిత్తుల, ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ, అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, ఎమ్మెల్యేలు, సినీ కళాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తానా నాయకులు, ఎన్నారై టీడిపి నాయకులు జయరాం కోమటి, సతీష్ వేమన తదితరులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అధ్యక్షుడు లాం కృష్ణ మాట్లాడుతూ సంస్థ ఏర్పడి 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లి వేడుకలను తన హయాంలో నిర్వహించే అవకాశం రావడం ఆనందంగా ఉందని అన్నారు. బ్యాంక్వెట్ విందులో భాగంగా పలువురు ప్రవాసులకు, తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రవాస ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బిజినెస్ ఎక్సలెన్స్ పురస్కారాలను ఇచ్చారు. వేడుకల విజయవంతానికి సహకరించిన డోనర్లను సత్కరించారు. మయూరి రెస్టారెంట్ ఆధ్వర్యంలో వచ్చిన అతిథులకు విందు



భోజనం ఏర్పాటు చేశారు. శివతాండవం, నాట్య ప్రదర్శనలు అలరించాయి. అనిరుధ్ సుస్వరం, అమలచేబోలు సంగీత కచ్చేరి ఆకట్టుకుంది.

రెండవరోజున కూడా పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం శ్రీవేంకటేశ్వర కళ్యాణంతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జిడబ్ల్యుటీసిఎస్ కార్యవర్గ సభ్యులు వేదిక వద్దకు చేరుకుని జ్యోతి వెలిగించి, గణపతి ప్రార్థనతో వేడుకలు ప్రారంభించారు. ప్రముఖ కవి జొన్నవిత్తుల 2019 తానా సభల స్వాగత నృత్యానికి రాసిన "ఆంధ్ర భారతం" నృత్య రూపకాన్ని స్థానిక ప్రవాస చిన్నారులు, యువతీ యువకులు అద్భుతంగా ప్రదర్శించారు. అధ్యక్షుడు లాం కృష్ణ నేతృత్వంలోని కార్యవర్గ సభ్యులు జొన్నవిత్తులను ఘనంగా సత్కరించారు.

గొట్టిపాటి సత్యవాణి చేతులమీదుగా సావనీర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరై ఎపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఇది తనకు మరిచిపోలేని అనుభవమని చెప్పారు. ఎన్నారైలు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. అమెరికాలో ఉన్నా ఆంధ్రప్రదేశ్ సంక్షేమంకోసం వారు ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటారని, సహాయం చేయడంలో కూడా ముందుంటారని ప్రశంసించారు. ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తెదేపా సీనియర్ శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం, గంగాధర్ నాదెళ్ల, వివిధ రంగాల ప్రముఖులు



ఇందులో పాల్గొన్నారు. మనమంతా ఏపీ ప్రగతికి, మాతృభూమి, మాతృభాష పరిరక్షణకు కలిసి నడుద్దామని ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. 40 ఏళ్లుగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో అయ్యన్నపాత్రుడు తనదైన పాత్ర పోషించారని కొనియాడారు. స్వర్ణోత్సవాల సందర్భంగా కళ, సాహిత్య, నృత్య, క్రీడా రంగాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారుల రంగస్థల పద్య నాటకాలు, జొన్నవిత్తుల సాహిత్యం, సాయికాంత ఆరంభ గీతం, తెలుగింటి వంటకాలతో విందు, స్వరబ్రహ్మ మ-ణిశర్మ సంగీత విభావరి వేడుకల్లో ఆకర్షణగా నిలిచాయి.





# హాంగ్‌కాంగ్‌లో బతుకమ్మ సంబరాలు

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు తెలుగు లోగిళ్లలో ఘనంగా జరుగుతున్నాయి. హాంగ్ కాంగ్‌లో తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మతోపాటు దసరా పండుగలు ఇక్కడ ఘనంగా జరుపుకుంటారు. పండుగకు పదిహేను రోజుల నుంచి కోలాహలం ఉంటుంది. స్నేహితుల సందడి, బంధువుల రాకపోకలతో పండగ వాతావరణం నెలకొంటుంది. బతుకమ్మ పండుగలో తెలంగాణ ఆడపడుచులతోపాటు మిగతా వారు కలిసి ఆడతారు. దసరా నవరాత్రుల్లో లలితా పారాయణం, బొమ్మల కొలువు, పేరంటాలను నిర్వహిస్తారు. హాంగ్ కాంగ్ సముద్ర తీరాన లాన్తావ్ ఐలాండ్ తుంగ్ చుంగ్ ప్రొమెనెడ్ వద్ద బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పెద్దలతోపాటు పిల్లలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. సంప్రదాయ వస్త్రాల్లో రావడంతో ఆ ప్రాంతం అంతా బతుకమ్మ శోభ నెలకొంది. ఆట- పాటల తర్వాత విందు భోజనం ఏర్పాటు చేశారు.



# కాన్సస్‌లో ఘనంగా బతుకమ్మవేడుకలు

కాన్సస్ నగరంలో బతుకమ్మ వేడుకలను వైభవంగా జరిపారు. స్థానిక కాన్సాస్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వేలాదిమంది పాల్గొన్నారు. స్థానిక హిందూ దేవాలయంలో ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. చక్కగా బతుకమ్మలను చేసుకొని వచ్చి, మొదటి నుంచి చివరి వరకు తెలంగాణ జానపద పాటలకు, బతుకమ్మ పాటలకు ఆడి పాడి ఆనందించారు. దేవాలయ పూజారి నిర్వహించిన అమ్మ వారి పూజతో సంబరాలు ఆరంభమయ్యాయి. పెద్ద వాళ్ళే కాకుండా, చిన్నపిల్లలు, యువత కూడా ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు. బతుకమ్మలు తెచ్చిన వారికి రాఫెల్ టికెట్లు ఇచ్చి మధ్య మధ్యలో రాఫెల్స్‌లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. బతుకమ్మలన్నింటిలో బాగా అలంకరించిన ఎనిమిదింటిని నిర్వాహకులు ఎంపిక చేసిన బహుమతులు అందించారు. చివరన బతుకమ్మలను నిమజ్జనం అనంతరం ప్రసాదం పంచుకొని సంబరాలని ముగించారు. కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకరించిన సంఘం కార్యవర్గ సభ్యులకు, స్పానర్లకు సంఘం అధ్యక్షుడు యక్కలి చంద్ర, ట్రస్ట్ ఛైర్మన్ శివ తియగూర ధన్యవాదాలు తెలిపారు.

# సింగపూర్ తెలుగు సమాజం బతుకమ్మ వేడుకలు



సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో స్థానిక టాంపినీస్ సెంట్రల్ పార్క్ లో సింగపూర్ బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పితృ అమావాస్యనాడు ప్రారంభమై, తొమ్మిది రోజుల పాటు కొనసాగి, చివర్లో సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ వేడుకల్లో, మహిళలు పూలనే గౌరమ్మగా పేర్చి రోజుకో బతుకమ్మగా పూజించి ఆశీస్సులు పొందడం సంప్రదాయం. ఈ వేడుకలకు సింగపూర్ లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయ వస్త్రధారణలో చిన్నాపెద్దా అందరూ ఆడిపాడి ఈ వేడుకను మరింత రంగరించారు. ఉత్తమంగా అలంకరించిన మూడు బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. బతుకమ్మలను శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ వేడుకలో సింగపూర్ లోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన ఆడపడుచులు, చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

పూలతో తయారు చేసిన అందమైన బతుకమ్మలను మధ్యలో ఉంచి, అందరూ కలిసి వలయాకారంలో జానపద పాటలు పాడుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆనందంగా వేడుక నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో అందరూ ఆడిపాడి వేడుకకు కొత్తశోభను తెచ్చారు. సింగపూర్ స్థానికులు సైతం వేడుకను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత బతుకమ్మలను శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,విశిష్టత గురించి చక్కగా వివరించారు. ఈ పండుగ తెలుగువారి ఐక్యతను ప్రపంచమంతా చాటుతుందనీ, సింగపూర్ లోనూ ఈ సంబరం నిర్వహించడం వల్ల తెలుగువారంతా ఒక్కటైనట్లు అనిపిస్తోందని అన్నారు. తెలుగు సమాజంలో సభ్యత్వం తీసుకోవాలని, అందరూ కలిసి ఈ సంస్కృతి పునరుద్ధరణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమ నిర్వాహకులు పుల్లనగారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆర్ఆర్ హెచ్‌సీ, నార్వాణి టాంపినీస్ సీసీ ఐఎఈసీ లాంటి స్థానిక సంస్థల సహకారంతో సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో నిర్వహించామని చెప్పారు. బతుకమ్మల అందం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమంగా అలంకరించిన మూడు బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు, అలాగే ఈ సంవత్సరం ఎనిమిది ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రదానం చేశారు. కొత్త సుప్రియ సారథ్యంలో నడుస్తున్న 'అమ్మ ఛారిటబుల్' సంస్థ సహకారంతో ఈ బహుమతులు అందించామన్నారు. గౌరవ కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమంలో సుమారు 2వేల మంది ఉత్సాహంగా పాల్గొన్నారని, వారికి కార్యక్రమానంతరం కుంభకర్ణ, మిస్టర్ బిరియాని, ఫ్లేవర్స్, తందూర్ లాంజ్, ఆంధ్రకర్రీ బంజారా రెస్టారెంట్ తదితరుల భాగస్వామ్యంతో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ GTA- ATLANTA బతుకమ్మ

# కెనడా లోని టోరొంటో నగరంలో TACA ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



తెలుగు అలయెన్సెస్ ఆఫ్ కెనడా Telugu Alliances of Canada (TACA) ఆధ్వర్యంలో 05 అక్టోబరు 2024 శనివారం రోజున కెనడా దేశం గ్రేటర్ టోరొంటో లోని బ్రాంప్టన్ నగరం సాండల్ వుడ్ పార్క్ వే సెకండరి స్కూల్ ఆడిటోరియంలో 1000 వేయి మందికి పైగా ప్రవాస తెలుగు వాసులు పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మహిళలు సాంప్ర దాయ దుస్తులతో బతుకమ్మ ఆటలు ఆడుతు పాటలు పాడుకొన్నారు.

ఉత్తమ బతుకమ్మ బహుమతి ని శ్రీమతి గౌతమి కొండబత్తిని, శ్రీమతి మౌణిక మరం,శ్రీమతి సౌజన్య కొంపల్లి, శ్రీమతి దివ్య ఆడెపు మరియు శ్రీమతి మౌణిక కందకట్ల గారలు గెలుచుకొన్నారు. పండుగ మొదటినుండి ఆఖరు వరకు ప్రముఖ గాయకురాలు శ్రీమతి పారిజాత గారి లైవ్ బతుకమ్మ పాటలతో ప్రత్యేక ఆకర్శనగా ఎంతో ఉత్సాహంగా జరి గాయి. ఈ సందర్భంగా TACA ఆద్వర్యంలో మంచి రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ పండుగ సంబురాలు TACA అధ్యక్షులు శ్రీ రమేశ్ మునుకుంట్ల గారి ఆధ్వర్యంలో జరుగగా ఉపాధ్యక్షులు శ్రీ రాఘవ్ కుమార్ అల్లం, కార్యదర్శి శ్రీ ప్రసన్న కుమార్ తిరుచిరాపల్లి, సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి అనిత సజ్జ ,కోషాధికారి శ్రీ మల్లిఖార్జునాచారి పదిర, సాంస్కృతిక సమన్వయ కర్త శ్రీ సంతోష్ కొంపల్లి డైరక్టర్లు శ్రీ ప్రదీప్ కుమార్ రెడ్డి ఏలూరు, శ్రీ దుర్గా ఆదిత్యవర్మ భూపతిరాజు, కుమారి విద్య భవణం, ఖజిల్ మొహమ్మద్ యూత్ డైరక్టరు శ్రీమతి లిఖిత యార్లగడ్డ, శ్రీ యస్వంత్ తేజ కర్రి, ఎక్స్ అఫిసియో సభ్యురాలు శ్రీమతి కల్పన మోటూరి, ఫౌండెషన్ కమీటీ చైర్మన్ శ్రీ అరుణ్ కుమార్ లాయం, ట్రస్టీబోర్డు చైర్మన్ శ్రీ సురేశ్ కూన, ట్రస్టీలు శ్రీ విద్యాసాగర్ రెడ్డి సారబుడ్ల, శ్రీమతి శృతి ఏలూరి, శ్రీమతి వాణి జయంతి మరియు ఫౌండర్లు శ్రీ హనుమంతాచారి సామంతపుడి, శ్రీనాథ్ కుందూరి, మునాఫ్ అబ్దుల్ గారలు పాల్గొన్నారు. బతుకమ్మలను ప్రక్కనేగల హంబర్ నదిలో నిమజ్జనం చేసి సాంప్రదాయ బద్దంగా తయారు చేసుకొని వచ్చిన ఫలహారాలను ఆరగించారు. మహిళలు గౌరమ్మ పసుపు కుంకుమలను పంచుకున్నారు.

ఆఖరుగా అధ్యక్షులు శ్రీ రమేశ్ మునుకుంట్ల గారు బతుకమ్మ పండుగలో పాల్గొన్న తెలుగు వారందరికీ, వలంటీర్లకు మరియు ఈ దిగ్విజయములో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేస్తూ వచ్చే నెల నవంబరు 2 న జరిగే దీపావళి పండుగలో తెలుగు వారందరూ పాల్గొనవలసినదిగా కోరుతూ ఈ సంవత్సరము బతుకమ్మ పండుగ వేడుకలను





# లండన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్(టాక్) ఆధ్వర్యంలో లండన్‌లో చేనేత బతుకమ్మ, దసరా ఉత్సవాలు భారీఎత్తున జరిగాయి. బ్రిటన్ నలుమూలల నుంచి రెండు వేల మందికి పైగా తెలుగు వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక హౌంస్లో మేయర్ కారెన్ స్మిత్, భారత సంతతికి చెందిన మాజీ ఎంపీ వీరేంద్ర శర్మ, భారత హైకమిషన్ ప్రతినిధి అజయ్ కుమార్ ఠాకుర్, టాక్ వ్యవస్థాపకుడు అనిల్ కూర్మాచలం, కౌన్సిలర్లు ప్రీతమ్ గ్రేవాల్, అజ్మీర్ గ్రేవాల్, ప్రభాకర్ ఖాజా, ప్రవాస సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు గౌరీదేవి పూజలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో చేసిన నృత్యాలు అలరించాయి. ఉత్తమ 10 బతుకమ్మలకు గోల్డ్ కాయిన్స్ బహుమతిగా అందించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ యూకేలో నివసిస్తున్న తెలంగాణ ఎన్నారైలంతా సమాజ సేవలో ఎంతో క్రియాశీలకంగా పాల్గొంటారని, వీరి స్ఫూర్తి చాలా గొప్పదని తెలిపారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలని ప్రపంచానికి చాటి చెప్తున్న తీరు చాలా గొప్పగా ఉందని టాక్ సంస్థను చూసి గర్వపడుతున్నామని తెలిపారు. టాక్ కార్యవర్గానికి అన్ని సందర్భాల్లో కవితక్క వెన్నంటి ఉండి ప్రోత్సహించారని, టాక్ తలపెట్టిన ప్రతీ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసి ప్రవాస సమజాంలో “టాక్” ప్రత్యేక గుర్తింపుని పొందిందని టాక్ ఉపాధ్యక్షురాలు శుష్మన తెలిపారు. భారత సంతతికి చెందిన మాజీ ఎంపీ వీరేంద్ర శర్మ యూకేలో యాభై(50) సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా టాక్ సంస్థ ఆయనను ఘనంగా సన్మానించింది.

టాక్ మహిళా నాయకులు క్రాంతి రేతినేని, శ్వేతా మహేందర్, శ్రీవిద్య, ఉపాధ్యక్షుడు సత్య చిలుముల, అడ్వైజరీ బోర్డు చైర్మన్ మట్టా రెడ్డి, ఈవెంట్స్ ఇంచార్జి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ బుడగం, కమ్యూనిటీ అఫైర్స్ చైర్ పర్సన్ నవీన్ రెడ్డి, నాగరాజు తౌటం, శృతి, రాకేష్ పటేల్, సత్యపాల్ రెడ్డి పింగళి, హరి నవాపేట్, రవి రేతినేని, సుప్రజ పులుసు, గణేష్ కుప్పాల, టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, సభ్యులు పవిత్ర కంది , స్వాతి బుడగం, వెంకట్ రెడ్డి దొంతుల, సత్యం కంది, రవిప్రదీప్, మాధవరెడ్డి, సతీష్ రెడ్డి, శశి, తేజ, నిఖిల్, ప్రవీణ్ వీర, రంజిత్, కార్తీక్, శ్రీధర్ రావు, నవ్య, స్నేహ, శైలజ, శ్రీ విద్య, అంజన్ రావు, పృధ్వి రావుల, మహేందర్, మౌనిక, శ్రావ్య, ప్రసాద్, అబ్దుల్ జాఫర్, దీపక్, రాజేష్ వాక, నాగరాజు, రమేష్, శ్రవణ్ రెడ్డి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# టిసిఎస్ఎస్ బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ వేడుకలను సింగపూర్‌లో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో సంబవాంగ్ పార్క్ లో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ప్రవాసులు సాంప్రదాయ పాటలు ఆటలతో హుషారుగా గడిపారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో సింగపూర్ బతుకమ్మ ఉయ్యాలో పాటలతో వేడుకలు మిన్నంటాయి. అందంగా మ-న్సొైన బతుకమ్మలకు, ప్రత్యేక సాంప్రదాయ, ఉత్తమ వస్త్రధారణలో మహిళలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. టీసీఎస్ఎస్ కార్యవర్గం దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ రెడ్డి, కోశాధికారి జూలూరి సంతోష్ కుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి, కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొందుగుల రాము, నంగునూరి వెంకట రమణ, నడికట్ల భాస్కర్, రవి కృష్ణ విజాపూర్ మరియు కార్యవర్గ సభ్యులు రోజా రమణి, శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు, సంతోష్ వర్మ మాదారపు, శశిధర్ రెడ్డి, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి తదితరులు అతిథులకు బతుకమ్మ శుభాకాంక్షలు అందజేశారు. టిసిఎస్ఎస్ మహిళా విభాగ సభ్యులు రోజా రమణి, గడప స్వాతి, బసిక అనిత రెడ్డి, జూలూరు పద్మజ, సునీత రెడ్డి, హేమ లత, దీప నల్ల,కాసర్ల వందన, బొందుగుల ఉమా రాణి, నంగునూరు సౌజన్య, నడికట్ల కళ్యాణి, హరిత విజాపూర్, ఆవుల సుష్మ, పులిగిల్ల హరిత, సౌజన్య మాదారపు, ఎర్రమ రెడ్డి దీప్తి, సృజన వెంగళ, హర్షిణి మామిడాల, సుధా రాణి పెసరు, కల్వ రాజు, సుగుణాకర్ రెడ్డి రావుల, మల్లేశ్ బరపతి, చల్లా కృష్ణ, మల్లవేని సంతోష్ కుమార్, మల్లారెడ్డి కల్లెం, బాదం నవీన్, భాను ప్రకాష్ , సాయికృష్ణ కొమాకుల, ముక్కా కిశోర్ తదితరులు వేడుక విజయవంతానికి సహకరించారు.



గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (GTA) ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా వేడుకలు ఫార్మింగ్టన్ హిల్స్ లోని ' ది స్టూడియోస్ ' సంబరం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి వెయ్యి మందికి పైగా తెలుగు ప్రవాసులు హాజరయ్యారు.ఈ ఉత్సవం తెలంగాణ సంస్కృతి, పద్ధతులకు ఆచారాలకు అద్దం పట్టాయి.ఈ సందర్భం గా అందమైన బతుకమ్మలను రూపొందించిన మహిళలకు నిర్వాహకులు బహుమతులు అందించారు.



**ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) అమెరికా తిరుపతిగా చెప్పుకునే పిట్స్ బర్గ్ లో విభాగాన్ని ప్రారంభించారు**

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా రాష్ట్రాభివృద్ధి , అందరికి సమన్యాయం

# అమెరికా పర్యటనలో ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు





కూటమి ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఏపీ శాసన స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.న్యూ జెర్సీ లోని ఫైవ్ స్పైస్ ప్యాలస్ లో అయ్యన్న తో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని న్యూ జెర్సీ కూటమి నేతలు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ ఆర్ ఐ లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన ఉల్లాసంగా సమాధానాలు ఇచ్చారు.ఏదైనా కొత్త ప్రభత్వం ఏర్పడిన ఏడాది కాలానికి గాని ప్రజల్లోకి వెళ్లే ధైర్యం చేయరని, కాని కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలోనే ఎంతో అభివృద్ధి సాధించి ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చిందన్నారు.స్వర్ణాంధ్ర-2047 లక్ష్యసాధనలో ఎన్ఆర్ ఐ లు భాగస్వామ్యమై ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. విభజన గాయాల నుంచి కోలుకునే దశలో మాజీ సీఎం జగన్ చేసిన విధ్వంసం నుంచి బయటపడడానికి సర్వశక్తులూ కూడగట్టుకొని సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గదిలో పెట్టేందుకు పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధ్యేయం గా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ రూపొందించారని వెల్లడించారు.

తాను ఎన్టీఆర్ డిస్కవరీ అని అయ్యన్న చెప్పుకున్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి తనలాంటి వారిని ఎంతో మందిని తెచ్చారని అలా తనకు కూడా చిన్న వయసులోనే రాజకీయ బిక్ష పెట్టింది ఎన్టీఆర్ అని అయ్యన్న గతాన్ని నెమరేసుకున్నారు. తాను టీడీపీలో ఈ రోజు ఉన్నాను అంటే అది ఎన్టీఆర్ దయ అని క్రెడిట్ అంతా పెద్దాయనకు ఇచ్చేసారు.ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చినపుడు ఎంతో మంది ఆయనని విమర్శించారని రాజకీయాల్లో ఆయన రాణించరు అని కూడా అన్నారని.. కానీ తాను ఎన్టీఆర్ సక్సెస్ అవుతారని ఊహించాను అని కూడా అయ్యన్న అన్నారు.ఏపీలో కూటమి కి మద్దతు పలికిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. రాజ కసుకుర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రామకృష్ణ వాసిరెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ జెర్సీ కూటమి నేతలు సతీష్ మేకా, నాయుడు ఈర్ల, హరి ముత్యాల, శ్రీహరి మందాడి, రమేష్ నూతలపాటి, జగదీష్ యలమంచలి, శ్రీనివాస్ ఓరుగంటి, లక్ష్మి దేవినేని, హరి తుమ్మల, రమణ గన్నే , రవి వట్టికూటి, వంశీ వెనిగండ్ల పాల్గొన్నారు.



# న్యూజెర్సీలో విజయవంతంగా నాట్స్ పికిల్‌బాల్ టోర్నమెంట్

అమెరికాలో తెలుగు వారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా న్యూజెర్సీలో తెలుగు వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పికిల్ బాల్ టోర్నమెంట్ నిర్వహించింది. 30 జట్లు ఈ పికిల్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. నాలుగు గ్రూపులుగా విభజించి జరిగిన ఈ మ్యాచ్‌ల్లో 16 జట్లు నాకౌట్ మ్యాచ్‌లకు అర్హత సాధించాయి. తరువాత రౌండ్లలో 8 జట్లు పోటీ పడ్డాయి. చివరకు నాలుగు జట్లు సెమీఫైనల్స్ ఆడాయి. ఫైనల్‌లో మన్రో, చెస్టర్‌ఫీల్డ్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. చివరకు విజేతగా చెస్టర్‌ఫీల్డ్ జట్టు, రన్నర్స్‌గా మన్రో జట్టు నిలిచాయి. తుది పోరులో నిలిచిన విన్నర్, రన్నర్ అప్ టీమ్‌లకు నాట్స్ నాయకులు ట్రోఫీలు, బహుమతులు అందించారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసి తొలి స్థానంలో నిలిచిన వంశీ కొండరాజు, నాగరాజు ఆకారపు, రెండవ స్థానంలో నిలిచిన మౌర్య యలమంచిలి, కీర్తన సంగం, మూడవ స్థానంలో తన్మయ్ షా, రాజా శశాంక్ ముప్పిరాలను నాట్స్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నాట్స్ మాజీ అధ్యక్షులు మోహన కృష్ణ మన్నవ, గంగాధర్ దేసు, నాట్స్ మాజీ చైర్ వుమెన్ అరుణ గంటి, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ బిందు యలమంచిలి పాల్గొని ఆటగాళ్లను ప్రోత్సహించారు. వారిలో క్రీడా స్ఫూర్తి పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. నాట్స్ పికిల్ బాల్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నాట్స్ న్యూజెర్సీ విభాగాన్ని అభినందించారు. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడంలో నాట్స్ న్యూజెర్సీ చాప్టర్ ఈవెంట్స్ ఎగ్జిక్యూషన్ కో-చైర్ క్రాంతి యడ్లపూడి, నాట్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడిలు కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నమెంట్ నిర్వహణలో న్యూజెర్సీ చాప్టర్ కో ఆర్డినేటర్ మోహన్ కుమార్ వెనిగళ్ల, జాయింట్ కో ఆర్డినేటర్ ప్రసాద్ టేకి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ భీమినేని, నాట్స్ మార్కెటింగ్ నేషనల్ కో ఆర్డినేటర్ కిరణ్ మందాడి, నాట్స్ నార్త్ ఈస్ట్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మెంట, నాట్స్ న్యూజెర్సీ టీమ్ రమేష్ నూతలపాటి, వంశీ వెనిగళ్ల , చంద్రశేఖర్ కొణిదెల, విష్ణు ఆలూరు, రాజేష్ బేతపూడి, వెంకటేష్ కోడూరి, శ్రీనివాస్ చెన్నూరి, శ్రీకాంత్ పొనకల, రమేష్ నెలూరి, కృష్ణ గోపాల్ నెక్కంటి, బ్రహ్మానందం పుసులూరి, ప్రశాంత్ కూచు, ప్రసూన మద్దాలి, ప్రణీత పగిడిమరి, రవి తుబాటి, శంకర్ జెర్రిపోతుల, శ్రీనివాస్ నీలం, సుకేష్ సుబ్బాని, గోపాల్ రావు చంద్ర, వెంకట్ గోనుగుంట. కృష్ణ సాగర్ రాపర్ల, రామకృష్ణ బోను, హరీష్ కొమ్మాలపాటి తదితరులు చేసిన కృషి ఈ టోర్నమెంట్ విజయానికి దోహదపడింది. ఈ టోర్నమెంట్ దిగ్విజయం చేయడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# లాస్ ఏంజిల్స్ నూతన కార్యవర్గ సమావేశం

లాస్ ఏంజిల్స్‌లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ అనేక కార్యక్రమాలతో తెలుగువారికి మరింత చేరువ అవుతుంది. ఈ క్రమంలోనే నాట్స్ 2024-2026 కి సంబంధించిన నూతన కార్యవర్గం తొలి సమావేశంలో లాస్ ఏంజిల్స్‌లోని అనాహైమ్‌లో సమావేశమై భవిష్యత్ కార్యచరణపై చర్చించింది. . డిసెంబర్ 15వ తేదీన బాలల సంబరాల నిర్వహణ, అక్టోబర్, నవంబర్ మాసాల్లో తెలుగు వారిని ఐక్యం చేసేలా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఓ ప్రణాళికను ఈ సమావేశంలో రూపొందించారు. ముఖ్యంగా నాట్స్ హెల్ప్ లైన్ సేవలను మరింత విస్తృతం చేసే దిశగా నాట్స్ సభ్యులు, వాలంటీర్లు కృషి చేయాలని నాట్స్ మార్గదర్శకులు రవి ఆలపాటి పిలుపునిచ్చారు. సాటి తెలుగువారికి సాయపడేందుకు సదా సిద్ధంగా ఉండాలన్నారు. లాస్ ఏంజిల్స్‌లో తెలుగువారికి ఏ కష్టమొచ్చినా నాట్స్ అండగా ఉ ంటుందనే భరోసా ఉందని.. ఆ భరోసాను మరింతగా వృద్ధి చేసే బాధ్యత నాట్స్ సభ్యులపై ఉందన్నారు.

నాట్స్ లాస్ ఏంజిల్స్ చాప్టర్ విభాగ సమావేశానికి నాట్స్ మార్గదర్శకులు డాక్టర్ రవి ఆలపాటి, డాక్టర్ వెంకట్ ఆలపాటి, మధు బోడపాటి, కిషోర్ గరికపాటి, శ్రీనివాస్ చిలుకూరి, శ్రీ మనోహర రావు మద్దినేని, రాజ్యలక్ష్మి చిలుకూరిలు నూతన కార్యవర్గానికి విలువైన సూచనలు చేశారు.

**నాట్స్ లాస్ ఏంజిల్స్ కో ఆర్డినేటర్‌గా మురళీ ముద్దన**

నాట్స్ లాస్ ఏంజిల్స్ 2024-2026కి మురళీ ముద్దన కో ఆర్డినేటర్‌గా, బిందు కామిశెట్టి జాయిట్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఇంకా నాట్స్ లాస్ ఏంజిల్స్ విభాగం నుంచి శంకర్ సింగంశెట్టి, ముకుంద్ పరుచూరి, శ్రీనివాస మునగాల, రేఖ బండారి, సతీష్ యలవర్తి, శ్యామల చెరువు, లత మునగాల, సిద్ధార్థ కోల, శ్రీరామ్ వల్లూరి, శివ కోత, అరుణ బోయినేని, హరీష్ అందె, చంద్ర మోహన్ కుంటుమళ్ల తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గురు కొంక, రాధా తెలగం, పద్మజ గుడ్ల, సరోజా అల్లూరి తదితరులు నాట్స్ లాస్ ఏంజిల్స్ విభాగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించనున్నారు.

# చికాగోలో నాట్స్ హైవే దత్తత కార్యక్రమం

అమెరికాలో తెలుగువారికి కొండంత అండగా నిలుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్.. తాజాగా తెలుగు వారిలో సామాజిక బాధ్యత పెంచేలా హైవే దత్తత కార్యక్రమాన్ని చేపట్టింది. నాట్స్ చికాగో విభాగం చేపట్టిన ఈ కార్యక్రమంలో నాట్స్ దత్తత తీసుకున్న హైవే (రూట్.59 స్ట్రీట్) లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించింది. హైవే పక్కన చెత్త చెదారాన్ని తొలగించడంతో పాటు అక్కడ పచ్చదనాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టింది. అమెరికాలో విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంచేందుకు హైవే దత్తత లాంటి కార్యక్రమాలు చేపడుతుంటారు. నాట్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అక్కడ ప్రభుత్వం కూడా గుర్తిస్తుంది. విద్యార్థుల సేవా సమయానికి గుర్తింపు ఇస్తుంది. విద్యార్థి దశ నుంచే సేవ చేయాలనే సంకల్పాన్ని కలిగించేందుకు నాట్స్ చికాగోలో హైవే దత్తత కార్యక్రమాన్ని తీసుకుందని నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పనిచేసిన విద్యార్థులను, నాట్స్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన చికాగో చాప్టర్ సమన్వయకర్తలు నరేందర్ కడియాల, వీర తక్కెళ్లపాటి లను అందరూ ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో చికాగో చాప్టర్ సభ్యులు హవిల మద్దెల, చంద్రిమ దాడి, చెన్నయ్య కంబల, పాండు చెంగలశెట్టి, అంజయ్య వేలూరు, వినోత్ కన్నన్, దివాకర్ ప్రతాపుల మరియు ఇతర చాప్టర్ సభ్యులు తదితరులు కీలక పాత్ర పోషించారు. నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిడికిటి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆర్‌కే బలినేని, హరీష్ జమ్ముల, ఎమాన్యుయేల్ నీలాతో పాటు నాట్స్ బోర్డు మాజీ సభ్యులు మూర్తి కొప్పాక, శ్రీని అరసాడ, శ్రీనివాస్ బోపన్నలు వాలంటీర్లకు విలువైన సూచనలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సామాజిక బాధ్యతను పెంచే అడాప్ట్ ఏ హైవే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# తానా బ్యాడ్మింటన్ పోటీలు విజయవంతం


ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతిభకల క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటోంది. సెప్టెంబర్ 21న తానా కరోలినాస్ బ్యాడ్మింటన్ లీగ్ పోటీలను విజయవంతంగా నిర్వహించింది. కిడ్స్ డబుల్స్, యూత్ డబుల్స్, మెన్స్ డబుల్స్, ఉమెన్ డబుల్స్, మిక్స్ డబుల్స్ పోటీలతోపాటు ప్రత్యేకంగా లెజెండ్స్ కోసం కూడా ఇందులో పోటీని ఏర్పాటు చేసి సరికొత్త ఆటకు శ్రీకారం చుట్టింది. 40 పదుల వయస్సులో ఉండే క్రీడాకారులకోసం నిర్వహించిన పోటీలలో కూడా పలువురు పాల్గొని తమ ప్రతిభను చాటారు. 14 గంటలపాటు సాగిన ఈ పోటీల్లో పలు టీమ్ లు పాల్గొన్నాయి. 8 కోర్టులలో 230 ఆటలతో సాగిన ఈ పోటీలు రసవత్తరంగా సాగడంతో వచ్చిన ప్రేక్షకులు కూడా సంతోషంతో క్రీడాకారులను చప్పట్లతో ప్రోత్సహించారు. దాదాపు 200 మందికిపైగా ప్రేక్షకులు ఈ పోటీలకు హాజరవడం విశేషం. ఈ పోటీల్లో ఒక విభాగంలో విజేతగా తండ్రీ కొడుకులు నిలవడం విశేషంగా చెప్పవచ్చు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి మాట్లాడుతూ, 40 ఏళ్ళ వయస్సు వారికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలకు కూడా మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల విజయవంతానికి తానా, ఈవెంట్ కో ఆర్డినేటర్ అమూల్య కుడుపూడి, దినేష్ డొంగా,తానా ఆర్ ఆర్ రాజేష్ యార్లగడ్డ, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ టాగూర్ మలినేని, టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, రవి వల్లమూడి, తానా లోకల్ టీం తదితరులు కృషి చేశారు.

# తానా వైద్యశిబిరం విజయవంతం - 550 మందికి చికిత్స



ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో అక్టోబర్ 6వ తేదీ ఆదివారంనాడు తానా ఫౌండేషన్ మరియు స్వేచ్ఛ సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్యశిబిరంలో 550 మందికి పైగా పేదలకు ఉచితంగా వైద్యసేవలందించారు. ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ రెగ్యులర్ గా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తానా ఫౌండేషన్ ఈ క్యాంప్ నిర్వహణకు సహకరించడం ఇది 8వ సారి. ఈ వైద్యశిబిరానికి డాక్టర్ ప్రసాద్ నల్లూరి స్పాన్సరుగా వ్యవహరించారు.తానా ఫౌండేషన్ తరపున సంస్థ చైర్మన్ వల్లేపల్లి శశికాంత్ ఈ క్యాంప్ నిర్వహణను పర్యవేక్షించారు. ఈ క్యాంప్ కు గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మియాపూర్ తదితర ప్రాంతాల్లో ఉన్న మురికివాడల నుంచి దాదాపు 550 మంది పేదలు హాజరై వైద్య చికిత్సను చేయించుకున్నారు. ఈ మెడికల్ క్యాంప్ కోసం 26 మంది వైద్యుల బృందం పని చేస్తుంటుందని, వీరంతా రొటేషన్ పద్ధతిలో హాజరవుతుంటారని నిర్వాహకులు తెలిపారు. ఆర్థోపెడిక్, డయాబెటిక్, గైనకాలజీ, పీడియాట్రిషన్ ఇంకా ఇతర విభాగాలకు సంబంధించిన డాక్టర్లు కన్సల్టెన్సీ సేవలు అందించారు. పేషెంట్లు అందరికీ నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు. విజయవంతంగా ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించిన అందరినీ తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, కోఆర్డినేటర్ శ్రీనివాస్ యెందూరి అభినందించారు.

# వరద బాధితులకు తానా సహాయం




తానా ఆధ్వర్యంలో విజయవాడ లోని గొల్లపూడిలో, విజయవాడ సెంట్రల్ లో వరద బాధితులకు 800కు పైగా నిత్యావసర వస్తువులతో ఉన్న పెట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే బొండా ఉమ, ఎంపి కె. అప్పల నాయుడు, సుబ్బారావు బొమ్మసాని తదితరులు పాల్గొని తానా వరదబాధితులకు చేస్తున్న సేవలను ప్రశంసించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి ఆధ్వర్యంలో ఈ సహాయ కార్యక్రమాలు జరిగాయి. తానా ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు వరద బాధితులకు సహాయం అందించిన తానా ఫౌండేషన్ టీమ్ ను అభినందించారు.

**స్కూళ్ళ బెంచీల మరమ్మతులకు 2 లక్షల విరాళం**

ఖమ్మం శాంతి నగర్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదరణ పథకం కింద బాలికలకు సైకిళ్ళ పంపిణీ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డాన్ బస్కోఈ కార్యక్రమానికి సునీత కాట్రగడ్డ స్మారకార్థం రాలేకి చెందిన ప్రశాంత్ కాట్రగడ్డ డోనర్ గా వ్యవహరించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్ భక్త బల్లా నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశికాంత్ వల్లేపల్లి మాట్లాడుతూ, ఫౌండేషన్ తరపున వివిధ కార్యక్రమాలను చేస్తున్నామని, ఆదరణ పథకం కింద ప్రస్తుతం 60మంది బాలికలకు సైకిళ్ళను అందజేస్తున్నామని చెప్పారు. స్థానిక జలగం నగర్ ఉన్నత పాఠశాల పరిధిలో 200 మంది వరదబాధిత విద్యార్థుల కుటుంబాలకు కూడా తానా ఫౌండేషన్ ఇటీవల సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా వరదల కారణంగా కొన్ని స్కూళ్లలో బెంచీలు, కుర్చీలు వంటి సామాగ్రికి తీవ్ర నష్టం కలిగింది. వీటికి తగిన చర్యలు చేపట్టవలసిందిగా యువ నాయకులు శ్రీ తుమ్మల యుగంధర్ సూచన చేయగా వీటి మరమ్మతులకోసం ఫౌండేషన్ తరపున 2 లక్షల రూపాయలను ఆయా స్కూళ్ళకు విరాళంగా అందజేస్తున్నట్లు శశికాంత్ వల్లేపల్లి తెలిపారు. వెంటనే 2లక్షల రూపాయల చెక్ ను ఖమ్మం అర్బన్ విద్యాధికారి శ్రీ రాములు గారికి అందజేశారు.



# తానా కళాశాల పరీక్షలు విజయవంతం



తానా కళాశాల పరీక్షలు విజయవంతంగా జరిగాయి. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న తానా వారి ఈ కళాశాల కోర్సుల వార్షిక పరీక్షలకు వందలాదిమంది విద్యార్థులు టెక్సాస్, జార్జియా, నార్త్ కరోలినా, న్యూ జెర్సీ, మిచిగాన్, మసాచుసెట్స్, ఒమహా, పెన్సిల్వేనియా తదితర రాష్ట్రాల నుండి హాజరయ్యారు. కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతం లలో కళాశాల వారు నిర్వహిస్తున్న ఈ కోర్సులకు అమెరికా వ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. భారతీ-య సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటానికి తానావారు చేస్తున్న ఈ కృషికి విద్యార్థినులు వారి తల్లిదండ్రులు మిక్కిలి ఆనందం వెళ్ళబుచ్చారు. వివిధ రాష్ట్రాలలో ఈ పరీక్షలు విజయవంతంగా జరగడం పట్ల తానా కళాశాల చైర్ శ్రీమతి మాలతి నాగ భైరవ మరియు తానా అధ్యక్షులు శ్రీ నిరంజన్ శృంగవరపు మిక్కిలి సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో విశిష్టత కలిగిన మన సంప్రదాయ కళలను అమెరికాలో నేర్చుకుంటూ మన వారసత్వ సంపదను కాపాడుతున్న విద్యార్థినులని అభినందిస్తూ, అందుకు తోడ్పాటుని అందిస్తున్న వారి తల్లిదండ్రులకు వీరిరువురు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ ప్రోగ్రామ్ విజయవంత మయ్యేలా కృషి చేస్తూ విద్యార్థినులకు శాస్త్రీయ నృత్యం మరియు కర్ణాటక సంగీతంలో అత్యుత్తమ శిక్షణని అందిస్తున్న గురువులందరికీ ధన్యవాదములు తెలియజేశారు. శ్రీమతి మాలతి గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కొత్తగా పరీక్షా విధానం లో తీసుకువచ్చిన వచ్చిన మార్పులకు విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు చాలా ఆనందం వ్యక్తం చేశారని మరియు ఈ మార్పునకు కారణమైన కొత్త కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. వచ్చే వార్షిక సంవత్సరము నుండి వీణ, మృదంగం తదితర కోర్సులను కూడా చేర్చి ఈ కార్యక్రమం విస్తృతిని పెంచుతూ మరింతమంది గురువులను తానా కళాశాలకు సంఘటితం చేస్తూ మరెందరో విద్యార్థినులకు చేరువ చేయాలని సంకల్పిస్తున్నామని తెలియజేశారు.

తానా కళాశాల ముఖ్య సలహాదారులైన శ్రీ రాజేష్ అడుసుమిల్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న కళాశాల కార్యవర్గం అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల కోఆర్డినేటర్స్ వెంకట్ ఆవిర్నేని, రవీంద్ర చిట్టూరి, రమా ప్రత్తిపాటి మరియు తానా ప్రతినిధులు కృష్ణ ప్రసాద్ సోంపల్లి, వెంకీ అడబాల, రామకృష్ణ వాసిరెడ్డి, నాగ పంచుమర్తి, పరమేష్ దేవినేని, శ్రావణి సుధీర్ తదితరులు ఆయా నగరాల నుండి ఎంతో సహకారం అందించారు. విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు ఈ కళాశాల ప్రోగ్రాం కి చూపిస్తున్న ఆదరణకు ముగ్దులైన తానా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.

# మహిళలకోసం తానా ప్రత్యేకం...

## హార్మోనీ హేవెన్ (Harmony Haven): మహిళల వెల్‌నెస్ ఎక్స్ఛేంజ్ ప్రారంభం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మహిళలకోసం కొత్త ఫోరమ్ ను ప్రారంభించింది. "హార్మోనీ హేవెన్: మహిళల వెల్నెస్ ఎక్స్ఛేంజ్" అనే పేరుతో దీనిని ప్రారంభించినట్లు తానా ఉమెన్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ సోహిని అయినాల తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ మహిళలు తమ అనుభవాలు, ఆలోచనలను పంచుకోవడానికి అనువైన వాతావరణాన్ని అందించడానికి అంకితమై ఉంటుందని, స్వీయ వ్యక్తీకరణ మరియు పరస్పర మద్దతు కోసం సురక్షితమైన స్థలం సృష్టించడం వంటివి ఈ ఫోరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భావోద్వేగాల మద్దతు, సాంస్కృతిక సంరక్షణ మరియు గుర్తింపు, వనరుల భాగస్వామ్యం, నెట్‌వర్కింగ్ మరియు పరస్పర గౌరవం అనే ఐదు ప్రధాన స్తంభాలపై ఏర్పాటు చేశారు. "హార్మోనీ హేవెన్ మహిళలు తమను తాము సౌకర్యవంతంగా వ్యక్తపరచడానికి అనుభూతి చెందే స్థలం కావాలని మేము కోరుకుంటున్నాము" అని సోహిని అయినాలా అన్నారు. హార్మోనీ హేవెన్ ప్లాన్ చేసిన ఈవెంట్‌లు పేరెంటింగ్ మరియు ఆర్థిక సాక్షరత నుండి మానసిక ఆరోగ్యం, రోపోజ్ మరియు కాలేజ్ కౌన్సెలింగ్ వరకు విస్తృత శ్రేణి అంశాలను కవర్ చేస్తాయి. సమాజం యొక్క భావాన్ని పెంపొందించడానికి మరియు వివిధ ముఖ్యమైన అంశాలపై విలువైన చర్చలు చేయడానికి వర్క్‌షాప్‌లు, సాంస్కృతిక విషయాలపై మద్దతు వంటి వాటిని ఈ ఫోరమ్ ద్వారా ఆశించవచ్చని ఆమె తెలిపారు.

"నావిగేటింగ్ ది టీనేజ్ ఇయర్స్ అండ్ ప్రొవైడింగ్ సపోర్ట్" పేరుతో ఫోరమ్ నిర్వహించిన మొదటి ఈవెంట్ విజయవంతమైంది. ఈ ఈవెంట్ మానసిక ఆరోగ్యం చుట్టూ ఉన్న కళంకాన్ని తొలగించడంపై దృష్టి సారించింది మరియు లోతైన చర్చలకు వేదిక కల్పించింది. ఈ ఈవెంట్‌లో డాక్టర్ గౌరి తుమ్మల, డాక్టర్ ఆయేషా సునేజా-సేయమూర్, నమ్రత దేసాయ్ దేవాన్ మరియు పవని గద్దె తో సహా నిపుణుల బృందం పాల్గొంది. ఈ తొలి సమావేశం విజయం కావడంతో హార్మోనీ హేవెన్ తన తదుపరి ఈవెంట్‌కు సన్నాహాలు చేస్తోంది, "ఎపిసోడ్ 2: ది హార్మోనల్ జర్నీ ఆఫ్ ఎ వుమన్", ఇది పరిపక్వత, పోస్ట్‌పార్టమ్ డిప్రెషన్ మరియు మెనోపాజ్ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. "సంక్రాంతి రెస్టారెంట్" యజమాని కవిత కాట్రగడ్డ" ఈవెంట్ కు స్థలం ఇవ్వడంతో పాటు పూర్తి మద్దతు ఇచ్చారు.

హార్మోనీ హేవెన్ నుండి మరిన్ని ఈవెంట్‌ల కోసం వేచి ఉండండి, ఇది తెలుగువారికి, ముఖ్యంగా మహిళలకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని తానా ఉమెన్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ సోహిని అయినాల తెలిపారు.

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# న్యూజెర్సీ తానా ఆధ్వర్యంలో భారతీయం సత్యవాణి గారిచే భారతీయత గురించి ప్రవచనం



బ్రిటిష్ హయాంలో మెకాలే 1835లో ప్రవేశ పెట్టిన ఇంగ్లీషు విద్యా చట్టం వల్ల రానురాను భారతీయ విద్యా వ్యవస్థ పాశ్చాత్య సంస్కృతిపాలై చివరకు కుటుంబ స్థాయిలో విలువలు నశించిపోయే దశకు వచ్చామని భారత సంస్థ భారతీయం సత్యవాణిగా ప్రసిద్ధి చెందిన గొట్టిపాటి సత్యవాణి  అన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం అక్టోబరు మొదటి తేదీ మంగళ వారం సాయంత్రం న్యూజెర్సీలోని సాయి దత్తపీఠంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. సభికుల ప్రశ్నలకు సవివరమైన సమాధానాలు ఇచ్చారు. తానా అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మి దేవినేని, రాజ కసుకుర్తి, రామకృష్ణ వాసిరెడ్డి, శ్రీనివాస్ ఓరుగంటి, రఘు శంకరమంచి, హరి తుమ్మల, ప్రసాద్ కునిశెట్టి, మధు అన్న, శ్రీనాథ్ కోనంకి, సతీష్ మేక, శివాని తాన, సాయిదత్త పీఠం కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు ఇవాళ పిల్లలే కాదు తల్లిదండ్రులకు కూడా భారతీయత గురించి తెలియదని, కానీ కాస్త శ్రద్ధ చూపించి తెలుసుకుంటే ఆశ్చర్యపోయే వాస్తవాలు తెలుస్తాయని సత్యవాణి చెప్పారు. ఇతిహాసాల్లో ఉన్న కథలను సరిగా అర్ధం చేసుకోవాలని ఆమె కొన్ని ఉదాహరణలు ఇచ్చారు. శ్రీదేవి, భూదేవి అంటే ఇద్దరు భార్యలు కాదని, స్థిర, చరాస్తులని వివరించారు. మనిషి ఎదుగుదలకు రెండూ తగినంత అవసరమని చెప్పడమే ఇక్కడ ఉద్దేశమని అన్నారు. సత్యనారాయణ వ్రతం లేదా సత్యవ్రతం అంటే  పూజ చేసి ప్రసాదం పంచడం మాత్రమే కాదని, సత్యాన్ని ఆచరించడం, సత్యాన్ని శోధించే మార్గంలో ప్రయాణించడమని చెప్పారు. ఇటువంటి విషయాలను ముందు తల్లిదండ్రులు తెలుసుకుంటే  పిల్లలు అనుసరిస్తారని చెప్పారు. భారతీయ, హిందూ సాంప్రదాయాల వెనుక ఉన్న కారణాలు చాలా మందికి తెలియవని, అవి తెలుసుకొని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వాటిని పాటించవచ్చని చెప్పారు.

సత్యవాణి భారతీయ సంప్రదాయాల పరిరక్షణకు అంకితమైన సమాజ సేవకురాలు. ముఖ్యంగా భారతీయ సాంప్రదాయాల్లో మహిళల పాత్రల గురించి చర్చిస్తూ, వారి సముచిత ప్రతిబింబన




కోసం అవగాహన పెంచడంపై ఆమె దృష్టి పెట్టారు. ఆమె సెంట్రల్ సిల్క్ బోర్డ్ (%జవత్‌తీఘశ్రీ రాఅశ్రీని దీశ్ఘతీస%)లో శాస్త్రవేత్తగా పనిచేసి, తర్వాత భారతీయం సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారు.

**సత్యవాణి గారు చాలా చక్కగా తేలికగా అందరికీ స్పష్టంగా అర్ధమయ్యే భాషలో వివరిస్తూ ప్రోత్సహిస్తున్న కొన్ని ముఖ్యాంశాలు ఇవి.**

**1. సాంస్కృతిక పునరుజ్జీవనం:**

సత్యవాణి గారు భారతీయ సాంప్రదాయాల పరిరక్షణ మనిషి మనుగడకు అత్యవసరమని నమ్ముతూ ప్రచారం చేస్తూ ఉన్నారు. ఆధునిక ప్రభావాల కారణంగా భారతీయ మూల్యాలు తగ్గిపోతున్నాయని భావిస్తూ, వాటిని కాపాడడం ఎంతో అవసరం అంటున్నారు. ఆమె ప్రత్యేకంగా తెలుగు సంస్కృతిని కూడా కాపాడేందుకు నడుస్తున్నారు, భాష, చరిత్ర, కళల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రచారం చేస్తున్నారు.

**2. సినిమాలో మహిళల పాత్ర:**

మహిళలను చక్కగా ప్రతిబింబించే విధంగా సినిమాలు, మీడియా ఉండాలని ఆమె కోరుతున్నారు. ఆమె భారతీయం ద్వారా, మహిళలను ఆహ్లాదకరమైన, సంప్రదాయానికి సంబంధించిన పాత్రల్లో చూపిస్తూ, ఆధునికతతో కుదించుకుంటూ కాకుండా, సాంప్రదాయానికి అనుగుణంగా స్త్రీలను గౌరవించడంపై దృష్టి సారిస్తున్నారు.

**3. భారతీయ కుటుంబ వ్యవస్థ రక్షణ:**

ఆమె భారతీయ సంయుక్త కుటుంబ వ్యవస్థను ఎంతో గౌరవిస్తున్నారు. కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం, సహకారం, పరస్పర గౌరవం వంటి విలువలు ఈ వ్యవస్థలో ఉన్నాయని చెబుతున్నారు. ఈ వ్యవస్థ ధ్వంసం కావడం వల్ల సమాజంలో ఎన్నో సమస్యలు, విడాకుల పెరుగుదల, పెద్దవారిని గౌరవించడంలో లోపాలు మొదలైనవి ఏర్పడుతున్నాయని ఆమె చెబుతున్నారు.

**4. యువతకు సాంప్రదాయాల అవగాహన:**

ఆమె యువతకు భారతీయ సాంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేయడంలో అత్యంత శ్రద్ధ చూపిస్తున్నారు. యువత తమ మూలాలను వదిలిపెట్టకుండా, ఆధునిక ప్రపంచంలో విజయం సాధించడానికి అనుగుణంగా, సాంప్రదాయాల పట్ల గౌరవం ఉంచాలని ఆమె ప్రచారం చేస్తున్నారు.

**5. ఆధ్యాత్మిక, నైతిక విలువలు:**

ఆధ్యాత్మికత, నైతికత భారతీయ జీవనశైలిలో ముఖ్యమైన అంశాలని ఆమె నమ్ముతున్నారు. వినయం, పెద్దవారికి గౌరవం, కుటుంబం పట్ల భక్తి వంటి విలువలను పునరుద్ధరించడం ద్వారా సమాజాన్ని ముందుకు నడిపించవచ్చని ఆమె అభిప్రాయపడుతున్నారు.

**6. సాంప్రదాయం ద్వారా స్త్రీ శక్తికరణ:**

సత్యవాణి గారు సాంప్రదాయ విలువలను సమర్థిస్తూనే, స్త్రీ శక్తికరణకు మద్దతు ఇస్తున్నారు. స్త్రీలు సంప్రదాయంలో తమ భూమికను అంగీకరించి, విద్య, స్వయం సాధన, నైతిక విలువలను పాటించడం ద్వారా శక్తివంతులవుతారని ఆమె భావిస్తున్నారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికలు...గెలిచేదెవరో?

అమెరికా అధ్యక్ష ఎన్నికల విషయంలో ఉత్కంఠ నానాటికీ పెరిగిపోతోంది. ఎన్నికలకు మరో నెల రోజుల సమయమే మిగిలి ఉంది. నవంబర్ 5న జరిగే ఎన్నికలపై ప్రపంచ దేశాలన్నీ అమితాసక్తి చూపుతున్నాయి. కాబోయే అగ్రరాజ్యాధిపతి ఎవరు? అనే ప్రశ్న అందరి మదిని తొలచివేస్తోంది. రకరకాల సర్వేలు, అంచనాలు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అమెరికాకు మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలు వస్తారా? లేక డొనాల్డ్ ట్రంప్ మరోసారి రాజ్యమేలుతారా? అనే ప్రశ్నకు సమాధానం రావాలంటే మరికొన్నాళ్లు వేచి చూడాల్సిందే. ఇప్పుడున్న పరిణామాలను బట్టి చూస్తే అధ్యక్ష రేసులో రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ కంటే డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, భారతీయ అమెరికన్ కమలా హారిస్ ముందంజలో ఉన్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక అమెరికాలోని సర్వే సంస్థలు సైతం... హారిస్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నారని చెబుతున్నాయే తప్ప... కచ్చితంగా గెలిచేది ఎవరన్న అంశంపై స్పష్టత ఇవ్వలేకపోతున్నాయి. స్వింగ్ రాష్ట్రాల్లో ఇరువురు నేతల నడుమ ప్రజాదరణలో వ్యత్యాసం 2 శాతం లోపే ఉండడంగమనార్హం. ఈ స్వల్ప వ్యత్యాసం నెల రోజుల్లో తారుమారు కావడం పెద్ద విశేషం కాదు. అందుకే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్నది ఎన్నికల పరిశీలకులు కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. మిషిగాన్, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో డెమొక్రటిక్ పార్టీకి గట్టి పట్టుంది. కానీ, 2016లో అక్కడి ప్రజలు ట్రంప్ వైపు మొగ్గు చూపడంతో ఆయన సునాయాసంగా గెలిచారు. 2020లో మిషిగాన్, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్‌లో డెమొక్రటిక్ అభ్యర్థి జో బైడెన్‌కు ఆదరణ లభించింది. ఈసారి కూడా ఈ మూడు రాష్ట్రాల్లో డెమొక్రటిక్ అభ్యర్థి అయిన కమలా హారిస్ పట్ల ఆదరణ కనిపిస్తోంది.
దీంతో ఇరువురు నేతలు.. తమ గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతూ పోరాడుతున్నారు. గెలిచేది తామేనంటూ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



నవంబర్ మొదటివారంలో ఎన్నికలు జరగనుండడంతో.. అధికార డెమొక్రాటిక్.. విపక్ష రిపబ్లికన్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. తమ విధానాల్లో పాజిటివిటీని వివరిస్తూనే..ప్రత్యర్థి విధానాలను ఎండగడుతున్నారు. ఈ ఏడాది జూలై నెలాఖరులో కమలా హారిస్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా తెరపైకి వచ్చారు. పోటీ నుంచి జో బైడెన్ తప్పుకోవడంతో హారిస్‌కు మార్గం సుగమమైంది. జూలై నెలాఖరు నుంచి ఇప్పటిదాకా వివిధ ముఖ్యమైన సర్వేల్లో నేషనల్ పోలింగ్ సగటును పరిగణనలోకి తీసుకుంటే ట్రంప్ కంటే హారిస్‌కు విజయావకాశాలు అధికంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. కమలా హారిస్‌కు 49 శాతం, ట్రంప్‌నకు 46 శాతం ప్రజాదరణ కనిపిస్తోంది. ఇరువురు నేతల మధ్య వ్యత్యాసం స్వల్పంగానే ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపెవరిది? ట్రంప్ గెలుస్తారా..? కమలా హారిస్ విజయం సాధిస్తారా..?ఈ విషయంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేగుతోంది.
ట్రంప్, హారిస్ మధ్య సెప్టెంబర్ 10న కీలకమైన డిబేట్ జరిగింది. ఈ డిబేట్‌లో ట్రంప్‌పై హారిస్ పైచేయి సాధించారు. ఆ రోజు ఆమె ప్రజాదరణ 2.5 పర్సంటేజీ పాయింట్లు పెరగా, మరో వారం తర్వాత 3.3 పాయింట్లు పెరిగింది. ట్రంప్ పట్ల ప్రజాదరణ గణనీయంగా తగ్గిపోయింది. ఎన్నికల్లో ఎవరెక్కువ ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే వారిదే విజయం. అమెరికాలో మొత్తం 50 రాష్ట్రాలున్నాయి. ఒక్కో రాష్ట్రంలోని జనాభాను బట్టి ఆ రాష్ట్రానికి ఎలక్టోరల్ ఓట్లు కేటాయించారు. మొత్తం ఎలక్టోరల్ ఓట్లు 538. విజయానికి కావాల్సింది 270. దేశంలో 50 రాష్ట్రాలు ఉన్నప్పటికీ అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించేవి మాత్రం కొన్నే ఉన్నాయి. వీటినే స్వింగ్ స్టేట్స్ అంటున్నారు. ఇక్కడ ఎవరు పాగా వేస్తే వారిదే అధికారం. మొత్తం 7 స్వింగ్ స్టేట్స్ ఉన్నాయి. అవి నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనా, విస్కాన్సిన్, మిషిగాన్. ఇందులో నార్త్ కరోలినా, జార్జియా, అరిజోనాలో ట్రంప్ వైపు మొగ్గు కనిపిస్తోంది. మిగిలిన రాష్ట్రాల్లో కమలా హారిస్‌కు జనం జేజేలు పలుకున్నారు. ఇద్దరి మధ్య ఈ ఏడు రాష్ట్రాల్లో హోరాహోరీ పోటీ తథ్యమని చెప్పక తప్పదు. ఇప్పటివరకూ నల్లజాతీయులు, భారతీయ మూలాలు, యువత ఓట్లను ఆకర్షించేందుకుప్రయత్నిస్తూ వచ్చిన కమలా హారిస్.. ఇప్పుడు దేశానికి కీలకమైన, ప్రభావవంతమైన అంశాలపై ఫోకస్ పెడుతున్నారు. దీనిలో భాగంగా ఇటీవల కమలా... ఆర్థికవ్యవస్థ, అక్రమ వలసలపైనా తమ విధానాలను వివరించారు.
అవినీతి లేని వ్యవస్థను, అమెరికా విదేశాంగ విధానానికి తిరిగి 'గౌరవం' తీసుకొస్తానని రిపబ్లికన్ల అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. నేరాలకు మూలమైన ఓపెన్ బోర్డర్‌ను మూసేస్తామని హామీ ఇచ్చారు. జూలై 13న తనపై హత్యాయత్నం జరిగిన మళ్లీ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో శనివారం ఆయన బహిరంగ సభలో పాల్గొన్నారు. వేలాదిగా గుమిగూడిన అభిమానుల కరతాళ ధ్వనుల మధ్య మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, చంపడానికి కూడా ప్రయత్నించారని ట్రంప్ ఆరోపించారు. జూలై 13న తనపై హత్యాయత్నం జరిగిన ఉదంతాన్ని గుర్తు చేసుకున్నారు. టెక్ దిగ్గజం ఎలన్ మస్క్ ట్రంప్ ఎన్నికల ర్యాలీలో తొలిసారి కనిపించారు. ఆయనను ట్రంప్ పొగడ్తలతో ముంచెత్తుతూ వేదికపైకి ఆహ్వానించారు. ట్రంప్ మాట్లాడుతుండగా మస్క్ చిందేసి సభికులను అలరించారు. ట్రంప్‌కు ఓటేయడం కంటే తనకు ఏదీ ముఖ్యం కాదని చెప్పారు. ట్రంప్ ఓడిపోతే 2024 ఎన్నికలే అమెరికన్లకు చివరివి అవుతాయని హెచ్చరించారు. ఈ ఏడాది జూలై నెలాఖరులో కమలా హారిస్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా తెరపైకి వచ్చారు. పోటీ నుంచి జో బైడెన్ తప్పుకోవడంతో హారిస్‌కు మార్గం సుగమమైంది. జూలై నెలాఖరు నుంచి ఇప్పటిదాకా వివిధ ముఖ్యమైన సర్వేల్లో నేషనల్ పోలింగ్ సగటును పరిగణనలోకి తీసుకుంటే ట్రంప్ కంటే హారిస్‌కు విజయావకాశాలు అధికంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. కమలా హారిస్‌కు 49 శాతం, ట్రంప్‌నకు 46 శాతం ప్రజాదరణ కనిపిస్తోంది. ఇరువురు నేతల మధ్య వ్యత్యాసం స్వల్పంగానే ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపెవరిది? ట్రంప్ గెలుస్తారా..? కమలా హారిస్ విజయం సాధిస్తారా..?ఈ విషయంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేగుతోంది. ఇప్పటివరకూ నల్లజాతీయులు, భారతీయ మూలాలు, యువత ఓట్లను ఆకర్షించేందుకుప్రయత్నిస్తూ వచ్చిన కమలా హారిస్.. ఇప్పుడు దేశానికి కీలకమైన, ప్రభావవంతమైన అంశాలపై ఫోకస్ పెడుతున్నారు. దీనిలో భాగంగా ఇటీవల కమలా... ఆర్థికవ్యవస్థ, అక్రమ వలసలపైనా తమ విధానాలను వివరించారు.
కమలా హారిస్ కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నవ్యక్తిగా .. రిపబ్లికన్లు



చెబుతారు. అంతే కాదు.. సాక్షాత్తూ మాజీ అధ్యక్షుడు ట్రంప్ సైతం.. కమలాను వామపక్ష భావజాలం ఉన్ననేతగా అభివర్ణించారు. ఈ సమయంలో తాను క్యాపిటలిస్టును అని కమల వారికి క్లారిటీ ఇచ్చారు. మార్కెట్లలో స్వేచ్ఛ, పారదర్శకత ఉండాలన్నది తన విధానమన్నారు. "ఎకనామిక్ క్లబ్ ఆఫ్ పిట్స్‌బర్గ్ నిర్వహించిన కార్యక్రమంలో హారిస్ ఈ ప్రకటన చేశారు. ట్రంప్ ఆరోపణలను తిప్పికొట్టారు హారిస్. ట్రంప్ తో పోలిస్తే జనాదరణలో స్వల్పంగా కమలా హ్యారిస్ లీడ్ లో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి.అయితే ఇప్పటికీ యూత్ లో మాత్రం .. ట్రంప్ తనకంటూ ఓ ట్రెండ్ క్రియేట్ చేసుకున్నారు. అమెరికా ఫర్ లోకల్ అన్నట్లుగా ఆయన ఉద్యోగాల్లో .. అమెరికన్లకు కంపెనీలు ప్రథమ ప్రాధాన్యమివ్వాలని చెబుతూ వస్తున్నారు. అయితే ఈవిషయంలో కమలా హ్యారిస్.. ఇప్పటివరకూ పెద్దగా స్పందించింది లేదు. దీంతో ఇప్పుడు ఆమె కూడా ... దేశ ఆర్థికవ్యవస్థను బూస్ట్ చేసేందుకు తనవద్ద ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. కమలా 48శాతం, ట్రంప్ 44 శాతం జనాదరణను సాధించినట్లు సర్వేలు చెబుతున్నాయి.

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# స్టార్‌ల డ్యాన్స్‌లు...అవార్డులతో ఘనంగా ఐఫా 2024 అవార్డుల వేడుక




**దుబాయ్ వేదికగా సాగిన ఐఫా 2024 అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేదికపై తారాతోరణం గ్లామ్ అండ్ గ్లిప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రఖ్యాత ఫిల్మ్ అవార్డ్ వేడుక ఐఫా ఉత్సవం 2024 కోసం దుబాయిలోని ఎతిహాద్ అరేనా సందడిగా మారింది.**

టాలీవుడ్ అగ్ర హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ ఈ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ఇదే వేదిక వద్ద మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్ తన కుమార్తె ఆరాధ్య తో కలిసి కనిపించారు. ఏఆర్ రెహమాన్, విక్రమ్, మణిరత్నం, నాని, సుహాసిని, రాశి ఖన్నా, రకుల్ ప్రీత్, సమంత, కృతి సనన్ తదితరులు ఈ అవార్డు వేడుకలో పాల్గొన్నారు. సంవత్సరంలో అతిపెద్ద ఈవెంట్ ఉత్సాహం నింపింది. ఈ వేడుకలో తేజ సజ్జా ఎనర్జిటిక్ హెూస్టింగ్ సెంటర్ అఫ్ ఎట్రాక్షన్ గా నిలిచింది. అబుదాబిలో ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్ 24వ ఎడిషన్ కోసం సౌత్ - బాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలకు చెందిన అందర్నీ ఒకే తాటిపైకి తీసుకురావడం గ్లామర్ ని తీసుకువచ్చింది. ఐఐఎఫ్ఎ ఉత్సవం 2024 వేదికపై విజేతలకు పురస్కారాలు అందించారు. సమంతా రూత్ ప్రభు ఈ వేదికపై ఉమెన్ ఆఫ్ ది ఇయర్ 2024 పురస్కారాన్ని గెలుచుకుంది.

తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం .. భాష ఏదైనా ఉత్తరాది ప్రేక్షకులు గొప్పగా మన సినిమాలను ఆదరిస్తుంటే స్టార్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది అనూహ్యమైన మార్పు కాదు.. కాలక్రమంలో జరిగిన మార్పు. ప్రజల ఐడియాలజీలో వచ్చిన ఈ మార్పును సూపర్ స్టార్లు సైతం గ్రహించి తెలివైన నిర్ణయంతో ముందడుగు వేస్తున్నారు. టాలీవుడ్ నుంచి దూసుకొచ్చిన పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ పుష్ప నుంచి ఊ అంటావా.. (సమంత) పాటకు ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకలో బాలీవుడ్ కి చెందిన ఇద్దరు సూపర్ స్టార్లు అరుదైన ఫన్ క్రియేట్ చేస్తూ డ్యాన్సు చేయడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఐఫా 24వ ఎడిషన్ రెండవ రోజు అబ్బురపరిచే వేడుకలతో కొనసాగగా వేదికపై షారుఖ్ ఖాన్ - విక్కీ కౌశల్ ఎంతో సందడి చేసారు. ఊ అంటావా కోసం సూపర్ స్టార్ షారూఖ్ ఖాన్ స్టేజ్‌పై విక్కీ కౌశల్‌తో చేరాడు. ఎంతో ఎనర్జిటిక్ గా ఫన్నీగా స్టెప్పు కలిపి ప్రేక్షకులను విస్మయానికి గురి చేశారు. అంత పెద్ద హీరో ఒదిగి ఉండే తత్వం ఈ వేదికపై ఎలివేట్ కాగా, అతడికి విస్తృత ప్రశంసలు దక్కాయి. ఈ కార్యక్రమంలో బాబీ డియోల్, రేఖ, కృతి సనన్, జాన్వీ కపూర్, విక్కీ కౌశల్ వంటి బాలీవుడ్ తారలు పాల్గొన్నారు.

నేచురల్ స్టార్ నాని ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అరుదైన ఘనతను సాధించారు, ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'దసరా'లో తన అద్భుతమైన నటనకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు (తెలుగు), సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్



అందుకున్న నాని ఇప్పుడు ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డు, ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డు ని అందుకున్నారు. ఐఫాలో దసరా సినిమాకిగానూ ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సుధాకర్ చెరుకూరి అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'దసరా' అద్భుతమైన కథాంశం, పెర్ఫార్మెన్స్ లతో ప్రశంసలు అందుకుంది. ధరణి పాత్రలో నాని ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫామెన్స్ తో విమర్శలు, ప్రేక్షకులని ప్రసంశలని పొందారు. అవార్డ్ అందుకున్న సందర్భంగా నాని మాట్లాడుతూ.."దసరాకు లభించిన ప్రేమ, గౌరవం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ అవార్డులు మొత్తం నటీనటులు, టీం కృషి, అంకితభావానికి నిదర్శనం. అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'భగవంత్ కేసరి' సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2023లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి ఐఐఎఫ్‌లో భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నాడు. ఎంటర్ టైన్మెన్, యాక్షన్ సినిమాలు చేసే అనిల్ రావిపూడి 'భగవంత్ కేసరి'లో అందరినీ సర్ ప్రైజ్ చేస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కాన్సెప్ట్ తో బిగ్ హిట్ కొట్టారు. గొప్ప కథాంశంతో విమర్శకులు, ప్రేక్షకులు ప్రశంసలు అందుకొని ఇప్పుడు ఐఐఎఫ్ఎలో ఉత్తమ దర్శకుడు అవార్డ్ ని అందుకున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన భగవంత్ కేసరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లోని యూనిక్ ఎలిమెంట్స్ తో సీరియస్ సబ్జెక్ట్‌ను బ్లెండ్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎబులిటీకి నిదర్శనంగా నిలిచింది.





# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL
LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹1.5 Cr
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from — Lakeshore Mall

2 mins from — Balanagar Metro Station

20 mins from — Hitech City

50 mins from — Airport

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770 | Building Permit No: 2927/GHMC/KPL/2024-BP

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

ASBL LANDMARK
The Great Upgrade

52000 sq. ft. of indoor amenities
& even more outdoors



## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.



## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.



Scan this QR to enjoy
the great upgrade!

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770 | Building Permit No: 2527/GHMC/KPL/2024-BP